303452

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS



ఆంధ్రపత్రిక

FOUNDER : VISODHARAKA K. NAGESWARARAO

ప్రముఖ సాంఘిక పత్రిక
భారతి
చదవండి

సంపుటం ** విజయవాడ సోమవారం 23-2-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 56 సంచిక 318 6 పుటలు 12 పైసలు

ప్రజాస్వామ్యపద్ధతిలో తెలంగాణా సమస్యను పరిష్కరించాలి

ప్రధాని ఈ మేరకు వెంటనే ప్రకటన చేయాలని వి. బి. రాజు విజ్ఞప్తి

జనవాక్య సేకరణను ఐక్యసంఘటనఖచ్చితంగా కొరడం లేదని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా తెలంగాణా ప్రజల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడం జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెంటనే ప్రకటించాలని తెలంగాణా ఐక్యసంఘటన అధ్యక్షుడు శ్రీ వి బి రాజు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణా ప్రజా సమితి ఢోటనుంచి తిరిగి ఆందోళన ప్రకటించడానికి ముందే ప్రధానమంత్రి ఈ ప్రకటన చేయాలని శ్రీ రాజు నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో తెలిపారు.

తెలంగాణా ప్రజాసమితి ఆందోళను నిరమించి ఇప్పటికి 5 మాసాలైంది సమితి ఆందోళనవల్ల తమ ఐక్యసంఘటన తీసుకొనే వైఖరి ఏ రూపంలో వుంటుందో వెల్లడించడానికి శ్రీ రాజు నిరాకరించారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన మొత్తం 99 మంది శాసనసభ్యులలోను 31 మంది ఐక్యసంఘటనలో వున్నారని, వీరిలో పేర్కొనదగిన వారు, సమైక్యవాదులు కూడ కలిసివున్నారని, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారానే తెలంగాణా ప్రజల కోర్కెలు నెరవేరాలన్న లక్ష్యంతోనే ఉభయ వర్గాలవారు తమ ఐక్య సంఘటనలో చేరారని శ్రీ రాజు చెప్పారు.

తెలంగాణాలో జనవాక్య సేకరణ జరపాలని తమ ఐక్య సంఘటన నిర్దిష్టంగా కోరడం లేదని కాని రఫండుం బేబిల్ సమావేశం ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునే పద్ధతి అనుసరించాలని తాము కోరుతున్నామని శ్రీ వి. బి. రాజు పేర్కొన్నారు.

ఐక్యసంఘటన అభిప్రాయాలను తాను ప్రధాన మంత్రికి, ఇతర ప్రతిపక్షాల నాయకులకు గత మూడు రోజులుగా ఇక్కడ జరిపిన చర్చలు సమావేశాలలో వివరించానని ఆయన చెప్పారు.

ఎన్నికల ప్రణాళికలలో ఇతర సమస్యలు కూడా చేర్చబడతాయి కాబట్టి తెలంగాణా సమస్య పరిష్కారానికి సార్వత్రిక ఎన్నికలు మార్గం కాదని తాము భావిస్తున్నామన్నారు.

తెలంగాణా భవిష్యత్తును పక్షికమైన సమస్యగా చేయువద్దని తాను ప్రతివారికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

తెలంగాణా అభివృద్ధికి నిధులు కేటాయింపు, ప్రాంతీయ సంఘానికి విస్తృత అధికారాలు మొదలైన అంశాల విషయంలో కేంద్ర ప్రభుత్వం గతవారం చేసిన ప్రతిపాదనలను శ్రీ రాజు నిరాకరిస్తూ, ఇవి తెలంగాణా సమస్య పరిష్కారానికి మార్గం కాజాలవని అన్నారు.

తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి మిగులు నిధులు 28 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడలేదని భార్గవా కమిటీ పేర్కొనగా దీని ప్రస్తావన లేకుండా నిధులను 'మంజూరు, చేయడాన్ని ఆయన సమర్థించారు. ఇది దర్యాప్తు సంఘం కాని లేదా పరిష్కార్తృత్వ సంఘం కాని కాదని అన్నారు.

తెలంగాణా పోరాటంలో ద్వితీయ ఘట్టం

చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 22 : ప్రత్యేక తెలంగాణా పోరాటంలో నిర్ణయాత్మకమైన ఘట్టం ప్రారంభం హైదరాబాద్, సికింద్రాబాద్ మేయర్, డిప్యూటీ మేయర్ తెలంగాణా స్మారకచిహ్నాలకు శంకుస్థాపన చేయుటంతో ప్రారంభం కాగలదని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి నేటి సాయంకాలం ఇక్కడ విలేకరులకు తెలిపారు.

ఇక్కడ కిరణ్ లో జరిగిన తెలంగాణా ప్రజాసమితి కార్య మధ్యవర్తి డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతపరిస్థితి రాబోయే ముందు ప్రశాంతంగా [illegible]

ముగ్గురు పార్వర్ బ్రాకు వ్యతిరేకం పోలీసుల [illegible]

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మద్దతుదారులు ఎత్తుకుపోయి ఎవరికి అప్పగించేటో దాచివుంచారని చెప్పబడుతున్న ముగ్గురు పార్వర్డ్‌బ్లాకు సభ్యులను గత రాత్రి 11 గంటల నిర్బంధం తర్వాత పోలీసులు విడిచిపెట్టారు. వీరిని హుగ్లీ జిల్లా [illegible] బార్డర్‌పోస్టు అనేచోట పోలీసులు రక్షించారు. వీరిలో ఒకరు ఎం. ఎల్. ఏ. కూడా ఉన్నారు.

శాసనోల్లంఘనకు ప్రజాసమితి పిలుపు

తెలంగాణాపై కేంద్రం ప్రతిపాదనలతిరస్కృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 22 :

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధికారాలను విస్తరిస్తూ కేంద్రప్రభుత్వం తెలంగాణా సమస్యపై చేసిన ప్రతిపాదనలను తిరస్కరిస్తూ తెలంగాణా ప్రజాసమితి హైదరాబాద్ నగర మహాసభకు చెందిన విషయనిర్ణయసంఘం ఒక తీర్మానం ఆమోదించింది. ప్రత్యేక తెలంగాణా సాధించేవరకు ఫిబ్రవరి 23 నుంచి శాసనోల్లంఘనోద్యమం నిర్వహించాలని పిలుపు ఇచ్చింది.

శ్రీ ఓంకార్‌ప్రసాద్ పై తీర్మానం ప్రతిపాదించగా, శ్రీ రామానందగుప్త దానిని బలపరచారు.

మొత్తం అయిదు తీర్మానాలు ఆమోదించారు.

"సంవత్సరం క్రిందట ప్రారంభించి ప్రత్యేక తెలంగాణా పోరాటం ఇప్పుడు చివరి దశకు, నిర్ణయదశకు చేరుకున్నది. ప్రజలు ఉద్యమమైనా ప్రత్యేక తెలంగాణా లక్ష్యాన్ని సాధించితీరవలసి వున్నది;; అని ఒక తీర్మానం పేర్కొన్నది.

భారత ప్రభుత్వం నిద్రమాని మేల్కొని ప్రాంతీయ సంఘం అధికారాలను విస్తృతం చేయాలనే ప్రతిపాదనలు చేయటం శోచనీయమని తీర్మానం పేర్కొన్నది. ఈ నిర్ణయం అసంతృప్తికరంగా అప్పిచ్చి వుండటమేకాక, తెలంగాణా ప్రజల ఆందోళనత్యాగాలు మున్ముందరగా జరిగినతరువాత యిట్టి నిర్ణయం రావడం గాయపడిన వారిని అవమానం కూడా చేసినట్లు అయిందని తీర్మానం పేర్కొన్నది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రమేయం లేకుండా స్వతంత్రంగా దర్యాప్తు తీసుకొనే సామర్థ్యం కేంద్రప్రభుత్వానికి లేదని యిది స్పష్టం చేస్తున్నది.

తెలంగాణా మృతవీరుల గురించిన తీర్మానాన్ని శ్రీ పద్మనాభన్ ప్రతిపాదించారు. శ్రీమతి అబిదాలీ గ్రామి బలపరిచారు. హైదరాబాద్ నగరవాసుల సంఘం యీ విషయంలో న్యాయబద్ధంగా, ఆమోదించిన తీర్మానం విషయంలో రాష్ట్రప్రభుత్వం శోక్యం చేసుకోవటం శోచనీయమని యీ తీర్మానంలో పేర్కొనబడింది ఉద్యమానికి పెద్ద నష్టంగా వుందని ప్రకటించారు. స్మారక చిహ్నాలకు రేపు ఉదయం శాసనసభ భవనం ఎదుట గల గేట్‌పార్కులోను 26వ తేదీ ఉదయం సికింద్రాబాద్‌లోని గడియారస్తంభం వద్దను శంకుస్థాపన చేయాలని ప్రజలకు కార్పొరేటర్‌లకు పై తీర్మానం పిలుపునిచ్చింది.

వేర్పాటువాదులైన కార్పొరేటర్‌లను, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకర్తలను (లెజిస్లేటర్స్) మరొక తీర్మానంలో విషయ నిర్ణయసభ అభినందించింది ఇంకా ముఖ్యమంత్రిని అంటి పెట్టుకువుండే శాసన కర్తలంతా, తమ మంత్రి పదవులకు తదితర పదవులకు ప్రమాదభరితమైన ఆలస్యం చేయకుండా రాజీనామా చేయవలసిందిగా, విజ్ఞప్తి చేశారు.

జంటనగరాలలో రేపు సాయంత్రం ఎత్తివేయబడిన తెలంగాణా ప్రజలకు ఇబ్బంది కలిగించేటటువంటి యిది ఆంధ్రప్రాంతపు పుష్పర్లను వ్యాపారస్థులను దబ్బు చేసుకోవటానికి తోడ్పడగల చర్య అని శ్రీ గులాంహమ్మద్‌ఖాన్ తోడి ప్రతిపాదించి, శ్రీమతి శాంతాబాయి తాల్పీకర్ బలపర్చగా ఈ తీర్మానంలో విషయనిర్ణయ సంఘం పిలుపునిచ్చింది.

ఆదిలో ప్రత్యేక తెలంగాణా సాధనకై అమరులు అర్పించిన వీర పౌరులకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ, ఒక తీర్మానం విషయ నిర్ణయ సంఘం ఆమోదించింది.

ప్రజాసమితి సభా పందిరి దగ్ధం

రాజధానిలో నిజుమ్మరాత్ బజార్‌లో సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 22 :

ఇక్కడ జుమ్మరాత్ బజార్‌లో హైద్రాబాద్ నగర తెలంగాణా ప్రజాసమితి సభకోసం నిర్మించబడిన పందిరి పూర్తిగా నేటి తెల్లవారుజామున తగులబడిపోయింది.

పందిరి నిర్మాణం పూర్తి చేసిన మీదట వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకవర్గంలోనిసభ్యులు పందిరిలో నిద్రిస్తున్నట్లు చెప్పబడింది. తెల్లవారు జామున 5 గంటలవేళ పందిరి అకస్మాతంగా నిప్పంటుకొని మంటలు త్వరత్వరగా వ్యాపించినై.

9 పెద్ద డేరాలతో యీ పందిరి బ్రహ్మాండంగా 10 వేల మందికి పైగా కూర్చొనుటకు వీలుగా ఏర్పాటు చేయబడినట్లు పేర్కొనబడింది.

సమాచారం అందగానే, వివిధ అగ్నిమాపక కేంద్రాలనుంచి నాల్గు అగ్నిమాపక దళాల సిబ్బంది ప్రమాదస్థలానికి వెళ్ళి గంటసేపు హైరాహైరీ శ్రమపడిన మీదట మంటలు అదుపులోకి తెచ్చారు.

అగ్నిమాపకదళం వారు నష్టం సుమారు రు. 4 వేలు అంచనా వేయగా సభా నిర్వాహకులు, 50 వేలు అంటున్నారు. డేరాలు చాలా విలువైనవని వారు పేర్కొన్నారు.

అయితే ఉదయం 9 గంటలకు సోషలిస్టు పార్టీకి చెందిన శాసన సభ్యుడు శ్రీ బదరీ విశాల్‌పిట్టి, సభాస్థలం వద్ద, జెండా ఆవిష్కరించారు. డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి తదితర సమితి నాయకులు హాజరైనారు.

షార్టు సర్క్యూట్ జరగటం గానీ, మరి ప్రమాదం గానీ జరుగలేదనీ, ఇది కేవలం తెలంగాణా ఉద్యమం వ్యతిరేకులు జరిపిన దహనకాండ మాత్రమే అని, శ్రీ పిట్టీ, డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ పేర్కొన్నారు. ప్రజలు యీ సంఘటనలలో భయపడిపోరనీ, పరిణామాలకు లెక్కచేయకుండా ప్రతిఘటన సాగించుకొంటూ ముందుకు వెళ్ళగలరని, అన్నారు.

తెలంగాణా మృతవీరుల స్మారక చిహ్నాలను శంకుస్థాపనలు సెంకొల్పడంతో రేపు ఉదయం ప్రారంభం అయే ప్రతిఘటనతో దుమారుకు సంసిద్ధంగా వుండవలసిందిగా ప్రజలకు మరో విజ్ఞప్తి చేశారు.

—:o:—

మార్చి 12న ఎన్. జి. ఓ. ల సమ్మె

హైదరాబాద్ నగరశాఖ మద్దతు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. సంఘం హైదరాబాద్ నగరశాఖ కార్యవర్గం మొన్న ఇక్కడ సమావేశమై 12 కార్యాలయాలు మార్చి 12న ఒక రోజు సమ్మె జరుపాలన్న సమిష్టి కార్యాచరణ సంఘం నిర్ణయానికి హర్షం తెలిపింది. ఇటీవలి వేతనాల సవరణ నల్ల దెబ్బతిని ఉద్యోగుల సంతరిస్తి సమ్మెలో చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి శ్రీ ఎస్. రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

ప్రాథమిక హక్కులు రద్దుపరచే యత్నం

కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సభ- తీర్మానం

విజయవాడ, ఫిబ్రవరి 22 : కృష్ణాజిల్లా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సంయుక్త సమావేశం నేటి సాయంత్రం ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గుట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ బ్రహ్మయ్య ఈ సభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్‌లో చీలికలను గురించి, ప్రస్తుత పరిణామాలను గురించి వివరించారు.

డాక్టర్ టి. వి. ఎస్. సత్యనారాయణ ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్ కార్యకర్తల ప్రముఖపాత్రను గురించి పేర్కొన్నారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ నాదెండ్ల భాస్కరరావు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులను తొలగించాలని కోరుతూ శ్రీ నాడ్‌పాయ్ ప్రవేశపెట్టబడిన బిల్లును కొత్త కాంగ్రెస్ సమర్థిస్తున్న తీరును విమర్శించారు.

ఆంధ్రనిధులు మంచి తెలంగాణా అభివృద్ధికి గాను 40 కోట్ల రూపాయలు ఇవ్వాలన్న ప్రతిపాదన కాంగ్రెస్ తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు.

మిగతా 1 పేజీలో)



మైసూరు నుంచి పోచుచు భాగం మహారాష్ట్రానికి బదిలీ

ప్రధాని ప్రతిపాదనల సారాంశం

బెంగుళూరు, ఫిబ్రవరి 22 : 14 సంవత్సరాలుగా నలుగుతున్న మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు వివాద పరిష్కారానికి మైసూరు ముఖ్యమంత్రికి మహాజన్ వాణిగా అండజేయబడిన కొత్త ప్రతిపాదనలను, మహాజన్ కమీషన్ సిఫార్సులు, ఆ కమీషన్ ఎదుట రెండు రాష్ట్రాలు చేసిన వాదనలు దృష్టిలో ఉంచుకొని చూస్తే మహారాష్ట్రకు చాలా అనుకూలంగా ఉన్నట్లు తేలుతుందని అభిజ్ఞ వర్గాలవారు తెల్పారు.

ఈ ప్రతిపాదనల ననుసరించి మహారాష్ట్రకు మైసూరునుంచి సుమారు 400 గ్రామాలు లభించగలవని తెలిసింది. ఇందుకు మారుగా మైసూరుకు మహారాష్ట్రనుంచి పందకులోపు గ్రామాలు బదిలీ అవుతాయి.

బెల్గాం జిల్లా చికోడి తాలూకాలో పెద్ద వ్యాపార కేంద్రమైన నిప్పాణి పట్టణం, కార్వార్ జిల్లాలోని హలియాల్ పట్టణం, భానాపూర్ తాలూకాలోని భానాపూర్ పట్టణం, సందగడ్‌వంటి పట్టణాలు బెల్గాం పట్టణంలో షాపూర్ ప్రాంతంలో కూడిన సుమారు నాలుగవంతు భాగం మహారాష్ట్రకు లభించగలవని తెలిసింది.

బీదర్ జిల్లానుంచి కొన్ని గ్రామాలను కూడా ఈ ప్రతిపాదనల ననుసరించి బదిలీ చేయవలసి ఉంటుంది.

2,31,000 జనాభా కలిగి 264 గ్రామాలతో కూడిన 656.3 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని మైసూరునుంచి మహారాష్ట్రకు, 3,49,439 జనాభా కలిగి 247 గ్రామాలతో కూడిన 1368 చదరపు మైళ్ళ ప్రాంతాని మహారాష్ట్రనుంచి మైసూరుకు బదిలీ చేయాలని మహాజన్ సంఘం సిఫారసు చేసింది.

కార్వార్ పట్టణం, ఆ జిల్లాలోని 300 గ్రామాలు తమకు చెందాలని మహారాష్ట్ర చేసిన వాదాన్ని కమీషన్ తిరస్కరించింది. బీదర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలు తమకు చెందుతాయని మహారాష్ట్ర చేసిన వాదాన్ని కూడా కమీషన్ త్రోసి పుచ్చింది.

మహాజన్ కమీషన్ సిఫార్సులను దృష్టిలో ఉంచుకుని చూచినట్లయితే, కొత్త ప్రతిపాదనలు ఆ సిఫార్సులకంటే కూడా మహారాష్ట్రకు ఎక్కువ అనుకూలంగా ఉన్నాయని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

మైసూరునుంచి 814 గ్రామాలు తమకు బదిలీ కావాలని మహారాష్ట్ర, మహారాష్ట్రనుంచి 516 గ్రామాలు తమకు బదిలీ కావాలని మైసూరు మహాజన్ సంఘం ఎదుట వాదించాయి.

మహాజన్ కమీషన్ నివేదికలోని ప్రతిపాదనల క్రిందనే తాము సప్తపోయినట్లు మైసూరు వాదించింది.

ఈ కమీషన్ సూచించినట్లుగా నిప్పాణి పట్టణాన్ని మహారాష్ట్రకు బదిలీచేసినట్లయితే పాలు సరి రు. 3 కోట్లు నష్టం రాగలదని, కమీషన్ నివేదిక వెలువడిన అనంతరం ప్రభుత్వం జారీ చేసిన ఒకకరప్రతం పేర్కొన్నది. భానాపూర్, బెల్గాం తాలూకాలకు చెంది, మహారాష్ట్రకు బదిలీ చేయాలని కమీషన్ సిఫార్సు చేసిన ప్రాంతాలలో మాంగనీస్, బాక్సైట్‌వంటి ఖనిజాలు ఉండటమేకాక, సారవంతమైన వరిసాలాలు, చెరుకు తోటలు ఉన్నాయి. దీనికి మారుగా మైసూరుకు బదిలీ చేయాలని సిఫార్సు చేయబడిన ప్రాంతాలు నిస్సారమైనవని ఆ కరప్రతం వివరించింది.

బెల్గాం విభజనకు మైసూరు వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాద పరిష్కారంకు బెల్గాం పట్టణాన్ని విభజించే ప్రతిపాదనను తాము దృఢంగా వ్యతిరేకిస్తున్నట్లు మైసూరు ప్రతినిధులు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి విన్న స్పష్టం చేశారు.

ఇది తమకు ఆమోదనీయమైన పరిష్కారం కాదని మహారాష్ట్ర ప్రతినిధులు కూడా ప్రధాన మంత్రికి మొన్న తెలియజేశారు.

శ్రీమతి గాంధి పంపిన దూతలు బొంబాయి బెంగుళూరు నగరాలలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలుసుకున్న దరిమిలా రాజధాని నగరంలో సంప్రదింపులు, సమావేశాలు పాదివిడి జరిగాయి. అయినప్పటికీ ఉభయ రాష్ట్రాలు తమ తమ వాదాలను పునరుద్ఘాటించడం తప్ప మరేమీ జరుగలేదు.

బెల్గాం పట్టణం యావత్తు తమకే చెందాలని మహారాష్ట్ర, ఆ పట్టణంలో అంగుళం భూమి అయినా ఇచ్చేది లేదని మైసూరు అంటున్నాయి.

మైసూరు ఎం. పి. ల వినతిపత్రం

మహాజన్ కమీషన్ సిఫార్సులను శీఘ్రంగా అమలు పరచవలసిందనీ, వాటిని నిర్లక్ష్యం చేయడం చెడ్డ సంప్రదాయాన్ని సృష్టించడం కాగలదనీ పేర్కొంటూ మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి సమర్పించిన ఒక వినతి పత్రంలో పేర్కొన్నారు.

మహాజన్ కమీషన్ నియామకం జరిగినప్పుడు ఆ కమీషన్ తీర్పునకు బద్ధులమై ఉంటామని మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీర్మానించారనీ, కమీషన్ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం కూడా కట్టుబడి ఉంటుందని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా అప్పట్లో నొక్కి చెప్పారనీ వీరు తమ వినతి పత్రంలో వివరించారు.

మృతవీరుల స్మారక చిహ్నాలు

హైదరాబాద్‌లో నేడే శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : హైదరాబాద్, సికిందరాబాదు పట్టణాలలో నెలకొల్పే తెలంగాణా మృతవీరుల స్మారక చిహ్నాల శంకుస్థాపన ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా మేయర్ శ్రీ లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేయర్ శ్రీ రామచంద్రయ్య, కార్పొరేటర్లకు ప్రత్యేక తెలంగాణా పార్లమెంటరీ వర్గం నాయకుడు శ్రీ టి. గోవిందసింగ్ పిలుపులకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో శాసనసభా భవనానికి ఎదురుగా ఉన్న గన్‌పార్కులో రేపు ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్‌లోని గడియారం స్తంభం వద్ద 25 ఉదయం 10 గంటలకు ఈ శంకుస్థాపన త్సవాలు జరుగుతాయి.

పై ముగ్గురు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, ఈ తీర్మానాన్ని ఎందుకు రద్దు చేయరాదో తెలియజేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం నోటీసు ఇచ్చినప్పటికీ, ఈ చిహ్నాలను నిర్మించాలన్న నిర్ణయాన్ని కార్పొరేషన్ పునరుద్ఘాటించిందని పేర్కొన్నారు.

"బెళదిళ్ళలో ఉక్కు ఫ్యాక్టరీ"

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా ప్రధాన మంత్రి ఇందిరాగాంధిని నిన్న కలుసుకుని 5వ ఉక్కు కర్మాగారం నిర్మించేందుకు 'బైలాదిల్ల; అత్యంత అనువైన ప్రదేశమని మధ్యప్రదేశ్‌కు దీనిని కోరే హక్కు వున్నదని ఆమెకు వివరించారని తెలియవచ్చింది.

ప్రధానితో చర్చల నిమిత్తం శ్రీ ఎస్. సి. శుక్లా ఒక కరపత్రాన్ని విడుదల చేశారు.

బైలాదిల్ల ఉక్కు కర్మాగారం. మధ్యప్రదేశ్ హక్కు అనే అంశాలను అందులో వివరించబడ్డాయి.

19 మంది అస్సాం ఎం. ఎల్. ఎ. లు ఇందిరాగాంధి కాంగ్రెసుకు మద్దతు

గౌహతి, ఫిబ్రవరి 22 : అస్సాంలో 71 మంది ఎమ్. ఎల్. ఏ. లలోను 69 మంది ఇందిరాగాంధి కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తూ సంతకాలు చేశారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు.

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికిత్వరలో పథకం

శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పరిశీలక బృందం పర్యటన ప్రారంభం

(స్వకీయనిలేఖరి) విశాఖపట్టణం, ఫిబ్రవరి 22 :

ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి త్వరలో ఒక సమన్వితి పథకం రూపొందుతుంది.

ప్రణాళికా సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ వి. ఎం. భిడే సమగ్రాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎల్. ఎ. అగా, పాంథిక సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పిషరోడి దేశీయ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. సి. మథూర్, ప్రణాళిక సంఘం ఉప కార్యదర్శి శ్రీ ఆనంద స్వరూప్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ ఎస్పీనా సభ్యులుగా కేంద్ర ప్రభుత్వ అధికారులతో పరిశీలక బృందం ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ల బెడదకు లోనైన గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తున్నది. ఈ బృందం రాష్ట్రంలోని ఇతర గిరిజన ప్రాంతాలలో ఆ తరువాత పర్యటిస్తుంది.

రు. 746 లక్షల ఖర్చుతో రాష్ట్రంలోని గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక బృహత్ పథకాన్ని తయారు చేసింది. ఈ పథకం క్రింద కమ్యూనికేషన్ సదుపాయాల కల్పనకు, విద్యాసంస్థల ఏర్పాటుకు, గిరిజన సంస్థ ద్వారా గిరిజన రైతులకు నీటి పారుదల, సరవతి పదుపాయాలు మరో వ్యవసాయాభివృద్ధి పనులు సమకూర్చేందుకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

రాష్ట్ర రెవెన్యూ బోర్డు సభ్యుడు, గిరిజన అభివృద్ధి విషయాల కమిషనరు అయిన శ్రీ ఎ. జె. నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ కమలామనోహరరావు, గిరిజన సంస్థ జనరల్ మేనేజరు శ్రీ చంద్రమౌళి కేంద్ర ప్రభుత్వ పరిశీలక బృందంతోపాటు పర్యటిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పరిశీలక బృందం గిరిజన ప్రాంతాలలో తమ పర్యటన పూర్తి అయిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకుంటుంది. గిరిజన అభివృద్ధి శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రితోనూ, ఇతర సీనియర్ అధికారులతోనూ వివరి వరువ సమాలోచనలు జరిపిన తరువాత అది కేంద్ర ప్రభుత్వానికి తాను సమర్పించే వివేదికకు తుది రూపం ఇస్తుంది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : పోర్చుగీస్‌లో స్వయంలో వున్న గోవా స్వాతంత్ర్య యోధుడు డాక్టర్ టిలోడి మాస్కారెన్‌హాస్ విడుదలకై గోవా ప్రభుత్వం కృషి చేస్తున్నది. డాక్టర్ టిలో 24 సంవత్సరాల కైదు శిక్ష అనుభవిస్తున్నారు.

ఢిల్లీనుండి వచ్చిన జర్నలిస్టులతో ప్రసంగిస్తూ గోవా ముఖ్యమంత్రి శ్రీ బండోడ్కర్ పై విషయం తెలిపారు.

ఏజంట్లు కావలెను

మా పింటోజింగ్ యంత్రములకు, సీసీ పాలిష్టర్లకు (హౌస్ సినిమా యంత్రములకు) ఆర్డర్లు పొందుటకై ఏజెంట్లు కావలెను. వివరములకు వ్రాయండి.
Ojha Traders (Regd), Krishnapuri, Aligarh. (U. P.)

వరుడు కావలెను

గౌరవనీయ కుటుంబమునకు చెంది, ఎస్. ఎస్. ఎల్. సి. చదివిన 30 యేండ్ల బలిజ యువునకు వరుడు కావలెను. ఇంటివద్ద గల పొలం గలదు. ఇతర తెగకైనా విషేధంలేదు వివరములతో జాబు నెం. 701 C/o, ఆంధ్రపత్రిక, మద్రాస్—1 కి వ్రాయండి.

శుభవార్త

వ్యవసాయదారులకు, తోట యజమానులకు మీ పొలములను, తోటలను సారవంతము చేయుటకు, క్రిమినాశనమునకు మా పిఓడి ఆయిల్‌కేకు, మువ్వా డి ఆయిల్‌కేకు కరంజియా డి ఆయిల్‌కేకు (నూనె తీసిన చేపనూనె, పిప్పిపట్టు, కానుగపిట్టు)నే వాడండి.
శ్రీనివాస ఆయిల్స్‌డీలర్లు రైజర్సు.
దుకాణం R. S. పాస్టు, అనంతపురంజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వేలము ప్రకటన
కరీంనగరం తూర్పు 1910 సం.వు తునికి ఆకుగూపుల వేలము

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా తేది 9—2—1970 వ, నిర్ణయించిన 1970 సం.వు పై దివి జను తునికి ఆకు గ్రూపుల వేలము వాయిదా పడి తిరిగి తేది 26—2—1970 ఉదయము 11—00 గం. లకు కరీంనగర్ పడమటి డివిజను వేలము గృహములో జరుపబడును. ఈ వేలం వివరములను కరీంనగర్ (తూర్పు) వరంగల్—1 కార్యాలయమునుండి పొంద వచ్చును.
శ్రీ యం. సీతారామరావు
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్.
కరీంనగర్ తూర్పు, పి. ఒ హన్మకొండ.

టెండరు నోటీసు

కర్నూలుజిల్లా, బనగానపల్లె, పబ్బితాలాకా రామతీర్థం గ్రామంలో వేంచేసియున్న శ్రీ బుగ్గ రామేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికై శ్రీ కర్నూలు ఎండోమెంట్సు డిప్యూటీ కమీషనరు వారికి శాంక్షను చేయబడిన రు. 6900/—ఎస్టిమేటు పనులనేయుటకు గాను రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. ప్రతి టెండరుదారుడు తమ టెండరుతో పాటు రు. 150/—డిపాజిట్టుతో పై దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి, తి. 10—3—70 తేదీలోగా బనగానపల్లెలో వారి ఆఫీసునకు చేరునటుల పంపవలసినది. సరళ టెండర్లు తి. 16—3—70 తేదీన శ్రీ కర్నూలు ఎండోమెంట్సు ఆఫీసులో మధ్యాహ్నము 3—00 గంటలకు తెరువబడును. మిగతా వివరములు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారి వద్ద తెలిసికొనవచ్చును.
(సం) ఎస్. పుల్లయ్య,
తే 17—2—70 } ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు (గ్రూప్ టెంపుల్స్), బనగానపల్లె.

వ్యాపారము

సుదేష్ స్టాంప్సు, షర్టింగులు మరియు కాళ్ళకు విరామకాలమునందు ఆర్డర్లు పొందుటకు, వెలకు రు. 300/— లేక అధిక కమిషన్ పొందండి. ఉచిత శాంపిల్సుకు వ్రాయండి.
Sudesh Textile Mills, Ludhiana.

ఒంగోలు మునిసిపాలిటీ

ప్రకటన

ఒంగోలు మునిసిపాలిటీవారి నీటిసరఫరా బైలాలు 1965 నం. రము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము ప్రకారము తయారు చేయబడి ఒంగోలు మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డులో ఉంచబడినవి. సదరు బైలాలుకుసంబంధించిన ఏ విధమైన సలహాలుగాని లేక అక్షేపణలుగాని ఉన యెడల ఈ ప్రకటన తేదీనుండి ఒక నెలలోపల ఒంగోలు మునిసిపల్ సెక్రెటరీవారికిన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీరు, హైదరాబాద్‌వారికిన్ని వ్రాతమూలకముగా తెలుపవలెను.
ఒంగోలు
తే. 18—2—70 } (సం) జి. రామమూర్తి, సెక్రెటరీ.

ఇన అడిషనల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు

విశాఖపట్నం
O. S. No. 383/69

గంధం శాంతకుమారి—వాది
(1) ప్రీతిపాల్‌సింగ్,
(2) మనమాల సురేంద్రకుమార్ } ప్రతివాదులు

ప్రతివాదులకు దావా సమనులు :

భాళీ చేయించవలెనని, అద్దెకుగాను వేయబడిన పై దావా ప్రతివాదుల హాజరు నిమిత్తము 9—3—70 తేదీకి వాయిదా వేయబడినది. సదరు తేదీన వారు హాజరు కాని యెడల వారి పక్షములో తీర్మానము జరుగును.
విశాఖపట్నం, తేది 2—9—70 } ఎం సుబ్బారావు వాది తరపు వక్కీలు.

ఏలూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1970—71 సంవత్సరమునకు స్టేషనరీ సామగ్రి సరఫరాకు, ముద్రణ పనులకు సీలు వేసిన టెండర్లను ఏలూరు మునిసిపల్ సెక్రెటరీవారు 9—3—1970 సా. 4 గంటల వరకు కోరుతున్నారు. స్టేషనరీ సామగ్రికి రు. 150 వంతును ముద్రణ పనులకు రు. 100 వంతును ధరావతును ఏలూరు మునిసిపల్ ఖజానాలో చెల్లించి రసీదులు టెండరుకు జతపర్చి పంపవలెను.
టెండర్లను అదే రోజు సా. 4—30 గంటలకు తెరిచెదరు. టెండరు ఫారములు ఒక్కొక్కటికి రు. 2—00 లను ఏలూరు మునిసిపల్ ఖజానా చెల్లించి టెండరు ఫారములు పొందవలెను. ఇతర వివరములు ఆఫీసు పనివేళలలో మునిసిపల్ కార్యాలయంలో తెలుసుకొనవచ్చును.
సం) కేశవ్ పెర్షాద్
సెక్రెటరీ
ఏలూరు, తేది 13—2—70

నెల్లూరు జిల్లా పరిషత్

టెండరు నోటీసు / తేదీ 7—2—70

ఈ క్రింద వివరింపబడిన పనులకు రిజిస్టర్డు, కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లను సూపరింటెండింగ్ యింజనీరు, పంచాయతీ రాజ్, కడప వారిచే తేది 4—3—1970 సా. 4 గంటల వరకు అందుకొనబడి, అదే దినము సా. 4—15 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు, పంచాయతీ రాజ్, వారిచేగాని లేక వారి ప్రతినిధిచే గాని హాజరైయున్న టెండరర్లు లేక వారి యేజెంట్లు యెదుట తెరువబడును.
టెండరు డాకుమెంట్లు తేది 25—2—70 నుండి 28—2—70 వరకు ఎగ్జిక్యూటివు ఇంజనీరు, జిల్లా పరిషత్, నెల్లూరు వారిచే వారి ఆఫీసునందు పని దినము అయింటలో పని వేళలలో పొందవచ్చును. ఇతర వివరములు ఎగ్జిక్యూటివు ఇంజనీరు (జడ్. పి.), నెల్లూరు వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

పనుల వివరములు

క్రమ సం.	పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎత్తివేయు మనీ	పనిపూర్తి కావలసిన కాలము	కంట్రాక్టు స్వభావం
1	2	3	4	5	6
1.	కనిగిరి పి. డబ్ల్యు. ఎస్. స్కీమునకై 10'—00" వ్యాసం గల ఎస్‌ఫిల్‌టరేషన్ బావి నిర్మించుట.	రు. 9+S.T 0—27	రు. 193	6 నెలలు	ఎల్.ఎస్.
2.	కనిగిరి పి. డబ్ల్యు. ఎస్. స్కీమునకై 12'—0" వ్యాసం గల నక్షన్ బావి నిర్మించుట.	9/—+ S.T. 0—27	450	6 నెలలు	ఎల్.ఎస్.
3.	కనిగిరి పి. డబ్ల్యు. ఎస్. స్కీమునకు 6" వ్యాసం గల సి. ఐ. పైపులు (150 ఎం. ఎం.) వంపింగ్ మెయిన్, అందుకు అవసరమైన పైపులు, వాల్వులు వగైరాలతో సప్లయి చేయుట, డెలివరీ చేయుట, పైపులు వేయుట, జంటింగుట మరియు పరీక్షించుట.	18 + S.T. 0—54	11158	9నెలలు	ఎల్.ఎస్
4.	కనిగిరి పి. డబ్ల్యు. ఎస్. స్కీమునకు వాల్‌మెన్ నివాసము నిర్మించుట.	11+S.T. 0—33	150	6నెలలు	ఎల్.ఎస్.
5.	కనిగిరి పి. డబ్ల్యు. ఎస్. స్కీమునకై 42500 గాలనుల కపాసిటీగల జి.ఎల్.ఎస్ ఆర్ అందుకు అవసరమైన పైపు కనెక్షనులతో నిర్మించుట.	11 + S.T. 0—13	688	9నెలలు	ఎల్.ఎస్
6.	కనిగిరి పి. డబ్ల్యు. ఎస్. స్కీమునకు ఎలెక్ట్రీషియన్ నివాసము నిర్మించుట.	11+ST 0—33	425	6నెలలు	ఎల్.ఎస్.

జిల్లా పరిషత్, నెల్లూరు } తె. వి. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

విజయనగరంలో టెన్నిస్ పోటీలు

సబ్ జూనియర్స్‌లో నాసర్ హుస్సేన్ గెలుపు

విజయనగరం, ఫిబ్రవరి 22 ; విజయనగరంలో నిన్న ఉదయం జరిగిన 16వ టీ క్లబ్ ఓపెన్ చాంపియన్‌షిప్ టెన్నిస్ టోర్నమెంటు సబ్ జూనియర్స్ ఫైనల్స్‌లో శ్రీ బాబ్లా (విశాఖ)ను నాసర్ హుస్సేన్ (హైదరాబాద్) ఓడించారు. నిన్న సాయంకాలం భారీ వర్షం కురియడంవల్ల ఫైనల్స్ ఆగిపోయాయి. ఇవి నేడు జరుగుతాయి. (స్వ. వి.)

రాజమండ్రి పురపాలక సంఘం సమావేశం

ఆరోగ్య అధికారిగైర్హాజరు : సమావేశం వాయిదా

రాజమండ్రి, ఫిబ్రవరి 22: పురపాలక సంఘం సమావేశం 1968—69 పరిపాలనా నివేదికను పరిశీలించడానికి చైర్మన్ శ్రీ పాతుల వీరభద్రరావు అధ్యక్షతను జరిగింది. వాయిదా పడింది. సమావేశంకు హాజరు కాని ఆరోగ్య అధికారి ప్రవర్తనను గర్హిస్తూ తీర్మానించారు. అధ్యక్షుని అనుమతి గాని, కార్యదర్శి అనుమతిగాని లేకుండా కార్యాలయం పని చేసే కాలంలో వెళ్ళిపోవడాన్ని కూడా గర్హించారు.
సిబ్బందినుంచి, అధికారులునుంచి వసూళ్ళకు సంబంధించి కార్యవర్గం తీర్మానం అమలు ఏ స్థితిలో ఉన్నది డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు ప్రశ్నించారు.
ఆడిట్ ఆక్షేపణపై తీసుకున్న చర్యలను అడిగారు. పట్టణంలో అధ్వాన్నంగా ఉన్న పారిశుద్ధ్య పరిస్థితిపై కలెక్టరు వ్యాఖ్యానాలను సమావేశంవారి దృష్టికి తెచ్చారు. ఆరోగ్య శాఖ అధికారి ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. బ్యూటిక్వెస్టు శిబిరం ప్రారంభోత్సవానికి వెళ్ళారని సమాధానం చెప్పారు. శ్రీ కుసుమ నాగన్న, శ్రీ నాన శ్రీరాములు, డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు బలపరచగా వాయిదా ప్రతిపాదన చేశారు. ఏకగ్రీవంగా ఆమోదించారు. (స్వ.వి.)

—ఖ—

రేపల్లెలో ఆరుబయలు రంగస్థల నిర్మాణం

మున్సిపల్ కౌన్సిల్‌చే రూ. 35 వేల మంజూరు

రేపల్లె, ఫిబ్రవరి 22: రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 4 వ తేది సాయంత్రం చైర్మన్ డాక్టరు శ్రీ మైనేని సీతారామయ్య అధ్యక్షతన జరిగినది. అందు దిగువ తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించారు. రేపల్లె మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటరు నిర్మాణమునకు రు. 35 వేలు మంజూరు చేశారు. మున్సిపల్ రోడ్డు మెటలు చేయడానికి రు. 1,30,000 రూపాయలు మంజూరు చేశారు. 1—4—70 నుండి విధింపవలసియున్న పన్నుల విధానమును గూర్చి కౌన్సిలువారు లోగడ వాయిదాలో నిర్ణయించినట్లు జిల్లాలో గల ఆసామంజస్యమును చర్చించి ప్రభుత్వ సూచన ప్రకారం వివిధ స్థాయిలో పన్ను రేటును 100 కి 40 పైసలనుండి 70 పైసల వరకు నిర్ణయిస్తూ సూచనలను ఆమోదించారు మరి కొన్ని తీర్మానములను ఆమోదించారు. (స్వ. వి.)

—:o:—

గురుమూర్తి మృతికి ఖమ్మం వర్తక సంఘ సంతాపం

ఖమ్మం, ఫిబ్రవరి 22: ఖమ్మం వర్తక సంఘం వారు వర్తక సంఘం భవనంలో సమావేశమై ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ బి. వి. గురుమూర్తి ఆకస్మిక అకాల మరణమునకు తమ గాఢ సంతాపమును తెలియజేస్తూ తీర్మానించారు. శ్రీ గురుమూర్తి కుటుంబమునకు తమ హృదయ పూర్వక సంతాపమును తెలియచేశారు.

రాజాం గ్రామ పంచాయితి

టెండరు నోటీసు

రాజాం గ్రామపంచాయితీలో ఈ క్రింది సదుపరించిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు, రాజాం గ్రామ పంచాయతీ ఆఫీసులో కార్యనిర్వాహకోద్యోగి లేక వారి అనుమతిపొందినఉద్యోగిచే తే. 5—3—1970 మధ్యాహ్నం గం. 4—00 ల వరకు అందుకొనబడి అదే దినం మధ్యాహ్నం గం. 4—10 లకు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్లు ఎదుట తెరువబడును. టెండర్లు పంచాయతీ వారి ఆమోదమునకు లోబడి ఉండును. తదితర షరతులు పంచాయితీఆఫీసునుండి పొందవచ్చును.

1. ఆఫీసు బిల్డింగు పై అంతస్తున అదనపు బిల్డింగు కట్టుట రూ.6700/—
2. ప్రజారోగ్య సిబ్బందికి అదనపుబిల్డింగ్ కట్టుట. రూ. 10,500/—
3. తదితర రోడ్లు వగైరా పనులు రూ. 5190/—

ఎస్టిమేటు మొత్తములో టెండరు దాఖలు చేయునపుడు 100కి 2½ చొప్పున టెండరు ఆమోదింపబడిన తరువాత 100కి 2½ చొప్పున టెండరు డిపాజిట్టు దాఖలు చేయవలెను.
శ్రీకాకుళం జిల్లా రాజాం } ఆర్. వెంకటేశం
9—2—1970 } కార్యనిర్వాహకోద్యోగి.

పరిశీలక సంఘాల నివేదికలను ప్రభుత్వం విధిగా పాటించదు

మహాజన్ కమీషన్ నివేదికపై ప్రధాని వ్యాఖ్య: మైసూరు ప్రతినిధివర్గం అసంతృప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

పరిశీలక సంఘాల నివేదికలను పూర్తిగా ఆమోదించవలసిన అవసరం ప్రభుత్వానికి లేదని తనను కలుసుకున్న మైసూరు ప్రతినిధివర్గంతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పినట్లు తెలియవచ్చింది.

మైసూరునుంచి వచ్చిన ప్రతినిధివర్గం ఒకటి నిన్నక్కడ శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని మెమోరాండం సమర్పించింది.
మహాజన్ కమిషన్ చేసే సిఫారసులకు కట్టుబడిఉంటామని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలతోపాటు, కేంద్రప్రభుత్వంకూడా ప్రకటించినదని, అందుచేత మహాజన్ కమిషన్ మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై చేసిన సిఫారసులకువ్యతిరేకంగా ఎలాంటి పరిష్కారాన్నీ మైసూరుపై రుద్దడానికి వీలు లేదని ఈ ప్రతినిధివర్గం తన మెమోరాండంలో తెలిపింది.
మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులు మైసూరు ప్రభుత్వ సరిహద్దు సంప్రదింపుల సంఘం తరపున నలుగురు సభ్యులు గల ప్రతినిధి వర్గం నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని బెల్గామ్‌లోని అంగళం భూభాగమైనా మహారాష్ట్రకు బదిలీ చేయడానికి తాము సుతరాము అంగీకరించబోమని స్పష్టం చేశారు.
మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు వివాద పరిష్కారం విషయంలో మహాజన్ కమిషన్ చేసిన సిఫారసులను విధిగా పాటించాలని ఈ ప్రతినిధివర్గం ప్రధానికి విజ్ఞప్తి చేసింది.
బెల్గాం నగరంలో కొంత భాగాన్ని మహారాష్ట్రకు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం ఉద్దేశించినట్లు వచ్చిన వార్తలపై ఈ ప్రతినిధి వర్గం ప్రధానమంత్రితో చర్చలు జరిపింది. ఈ ప్రతినిధివర్గంలో మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య, మైసూరు కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ బి. శంకరానంద్ ప్రభృతులున్నారు.
ఈ సమావేశానంతరం మైసూరు ప్రతినిధి వర్గ సభ్యులు విత్రికలవారితో మాట్లాడుతూ ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యల పట్ల అసంతృప్తి వెల్లడించారు.
నిన్న ఉదయం ఢిల్లీలోని మైసూరు భవన్‌లో మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులు, మైసూరునుంచి వచ్చిన ప్రతినిధి వర్గ సభ్యులు సమావేశమై చర్చలు జరిపారు.
ఈ సమావేశానికి హాజరైన వారిలో కేంద్ర ఉపమంత్రులు డాక్టర్ నరోత్తమిశ్రా, పి. ఎం. పుసా (కాంగ్రెసు) జె.ఎం. ఇనాందార్, లోక్‌సభ (స్వతంత్ర), ఎస్.ఎస్. కృష్ణ (పి.ఎస్.పి.), జె.హెచ్. పటేల్ (ఎస్.ఎస్.పి.) ఉన్నారు.

జగ్‌జీవన్‌రామ్‌తో వసంతరావ్ పాటిల్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : మహారాష్ట్ర ఎ.ఎ.సి. ప్రతినిధివర్గం నిన్నక్కడ కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను కలుసుకొని మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై తన వైఖరిని వివరించింది.
ఈ ప్రతినిధివర్గ నాయకుడు, ఎం.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వసంతరావ్‌పాటిల్ పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ, దీర్ఘకాలంగా ఉన్న ఈ వివాదానికి నిరంకుశమైన పరిష్కారం కూడదని శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో తాము చెప్పామన్నారు.
వివాద పరిష్కారంలో కేంద్రం నిర్దిష్టమైన మార్గాలను అనుసరించాలి అయన అన్నారు.
మహారాష్ట్ర ప్రతినిధివర్గంమొన్న రాత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని కేంద్రం ప్రతిపాదనలను తాము ఆమోదించడం లేదని తెలిపింది.
నిన్న కొత్త పరిణామాలేవీ రాలేదని, తమ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని శ్రీ వసంతరావ్‌పాటిల్ పత్రికలవారితో చెప్పారు.
కేంద్ర మంత్రివర్గంలోని అంతరంగిక వ్యవహారాల సంఘం సభ్యులకు మహారాష్ట్ర వాదాన్ని వివరించడానికి తాను ఒకటి రెండు రోజులపాటు ఢిల్లీలోనే ఉండగలనని ఆయన చెప్పారు.
వివాద పరిష్కారంపై శ్రీ జగ్‌జీవన్‌రామ్ తన అభిప్రాయాన్ని వెల్లడించలేదని, కాని కేంద్ర మంత్రివర్గంలోని అంతరంగిక వ్యవహారాల సంఘానికి మహారాష్ట్ర ప్రతినిధి వర్గం చేసిన ప్రతిపాదనలను తెలియపర్చగలనని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తనకు హామీ ఇచ్చారని శ్రీ వసంతరావ్ పాటిల్ తెలిపారు.
గత 100 సంవత్సరాలుగా బెల్గాం మరాఠీ భాషా ప్రాంతంగా ఉన్నదని, మునిసిపల్, తదితర ఎన్నికలలో అక్కడి ప్రజలు తమ అభిప్రాయాలను స్పష్టంచేశారని బెల్గాం పరిసరాలలోని 16 గ్రామాలలోను 12 గ్రామాలలో మెజారిటీ ప్రజలు మరాఠీవారే ఏని, ఒక్క గ్రామంలో మాత్రం మెజారిటీ ప్రజలు కన్నడిగులని, మిగతా మూడు గ్రామాలలోను ఒకదానిలో ఎవరూ నివసించటం లేదని రెండు గ్రామాలలో మహారాష్ట్రులు, కన్నడిగులు దాదాపు సగం ఉన్నారని ఏది ఏమైనా ఈ సరిహద్దు వివాదాన్ని పార్లమెంటు బడ్జెట్ సమావేశం ముగిసేలోగా పరిష్కరించాలని మహారాష్ట్ర ప్రజలు కోరుతున్నారని ఈ ప్రతినిధివర్గం శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు తెలిపింది.

ప్రధాని వ్యాఖ్యలపై దుష్ప్రచారం ఖండన

పరిశీలక సంఘాల నివేదికలను పవిత్రమైన విగా పరిగణించే అవసరంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న మైసూరు ప్రతినిధి వర్గంతో చర్చలు జరిపినప్పుడు వ్యాఖ్యానించలేదని, ప్రధానమంత్రి ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.
మైసూరు ప్రతినిధివర్గ సభ్యులు మహాజన్ కమిషన్ నివేదికను 'పవిత్రమైనదిగా పరిగణించి అన్ని సిఫారసులను ప్రభుత్వం పాటించాలని పలుసార్లు నొక్కి చెప్పినప్పుడు ప్రధానమంత్రి సమాధానమిస్తూ, పరిశీలక సంఘాల నివేదికలను ప్రభుత్వం పరిశీలించేటప్పుడు కొన్ని మార్పులు జరగకుండా ఉండదని మాత్రమే చెప్పారని ఈ ప్రతినిధి గాని, లేక మరే నివేదికనుగాని 'అపవిత్రంగా పరిగణించాలని ప్రధాని చెప్పారన్న అర్థం తీయరాదని ఆయన అన్నారు.
దీన్నిబట్టి మహాజన్ కమిషన్ నివేదికను పవిత్రంగా పరిగణిస్తారు.

ఇద్దరు మైసూరు మంత్రులు ఢిల్లీ రాక

ఇద్దరు మైసూరు మంత్రులు శ్రీ హెచ్. సి. కవుల్లాల్లి, శ్రీ బి. రాచయ్యలు నిన్న సాయంత్రం బెంగుళూరునుంచి ఢిల్లీ వచ్చారు.
మహారాష్ట్ర—మైసూరు సరిహద్దువివాద పరిష్కారానికి కేంద్రప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తెచ్చినందువల్ల ఉత్పన్నమైనపరిస్థితిపై మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులతో ఈ ఇద్దరు మంత్రులు వెంటనే సమాలోచనలు ప్రారంభించారు.
ఈ ఇద్దరు మంత్రులను ఢిల్లీ పంపాలని మైసూరు మంత్రివర్గం నిన్న ఉదయం జరిపిన అత్యవసర సమావేశంలో నిర్ణయించింది.

వి. పి. నాయక్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 22 : మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదం విషయంలో తమ వాదాన్ని శ్రీమతి ఇందిరాగాంధి, కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ శ్రద్ధగా విన్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ ఢిల్లీనుంచి బొంబాయి తిరిగి రాగానే పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.
కేంద్రప్రభుత్వం పంపిన కొత్త ప్రతిపాదనలపై ఈయన ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చలు జరిపి వచ్చారు.

జనసంఘం ప్రకటన

భారతీయ జనసంఘం పార్లమెంటరీ శాఖ నిన్న పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తూ, మహాజన్ కమిషన్ నివేదికను ఉల్లంఘించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది.
సరిహద్దు వివాదంలో తాను మైసూరు ముఖ్యమంత్రికి పూర్తి మద్దతు ఇవ్వగలమని ప్రకటించింది.

—:o:—

విజయవాడ మున్సిపల్ కౌన్సిలర్‌కు యావజ్జీవ శిక్ష

విజయవాడ, ఫిబ్రవరి 22: పార్టీ కక్షల కారణంగా 1969 సెప్టెంబర్ 14 వ తేదీన మాచవరపు సత్యనారాయణ అనే వ్యక్తిని హత్య చేసినందుకుగాను విజయవాడ మునిసిపల్ కౌన్సిలర్ సంపర తాతబ్బాయికి కృష్ణాజిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి. ఎస్. అనంత్ నిన్న యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.
ఈ కేసును నేర పరిశోధక శాఖ ఇన్స్పెక్టర్ శ్రీ పి. సత్యనారాయణ సహాయంతో విజయవాడ డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి దర్యాప్తు జరిపారు.

"ప్రాథమిక హక్కులు రక్షించలేని ప్రభుత్వాన్ని పడగొట్టివేయాలి"

దేశ ప్రజలకు నిజలింగప్ప విజ్ఞప్తి

సిమ్లా, ఫిబ్రవరి 22:

ప్రజల ప్రాథమిక హక్కులను హరించాలని ప్రయత్నిస్తున్న ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
అక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ ప్రాథమిక హక్కులను రద్దు చేయాలన్న ప్రతిపాదన ప్రమాద భరితమయినదనీ, కమ్యూనిస్టు ప్రాబల్యంతో జనించినదనీ అన్నారు.
ప్రజల ప్రాథమిక హక్కులను రక్షించలేని ప్రభుత్వాన్ని లేదా పార్టీని తొలగించివేయాలని ఆయన చెప్పారు.
ఉత్తరప్రదేశ్‌లో సి. బి. గుప్తా ప్రభుత్వాన్ని పడగొట్టిన తర్వాత ఇప్పుడు మైసూరు, గుజరాత్ ప్రభుత్వాలపై శ్రీమతి గాంధి దృష్టి పడిందని ఆయన అన్నారు.

నరసరాజు కాలధర్మం

మాజీ అడ్వొకేట్ జనరల్

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : ఆంధ్రప్రదేశ్ మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు నిన్న రాత్రి హైదరాబాద్‌లో కన్నుమూశారు.
సుప్రీం కోర్టు న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న శ్రీ నరసరాజు నిన్న ఉదయమే ఢిల్లీనుంచి హైదరాబాద్ వచ్చారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

—:o:—

ప్రధానితో షేక్ అబ్దుల్లా సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: షేక్ మహ్మదీ అబ్దుల్లా నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి గాంధితో కలిసి సిందారగించారు.
ఇది మర్యాదకోసం జరిపిన సమావేశమే కాని రాజకీయమైనదికాదు అబ్దుల్లా ఆ తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.
షేక్ రెండేండ్ల క్రితం విడుదలయిన తరువాత ప్రధానితో సమావేశం కావడం ఇదే మొదటిసారి.
ప్రధాన మంత్రితో తాను జరిపిన చర్చల స్వభావాన్ని వెల్లడించడానికి షేక్ నిరాకరించారు. అయితే కాశ్మీర్‌ను గురించి వారు మాట్లాడి వుంటారని పరిశీలకులు భావిస్తున్నారు.
షేక్ ఇటీవల చేసిన ప్రకటనలు గతంలోని ప్రకటనలంత తీవ్రంగా లేవు. కొత్త దోరణి లో వున్న ఈ ప్రకటనలు జరిపిన కొద్ది కాలానికే ఆయన ప్రధానిని కలుసుకోవడం తటస్థించింది.

ప్రజాభిప్రాయం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయం

కేంద్ర ప్రభుత్వానికి 9 మంది తెలంగాణా ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : తెలంగాణా అభివృద్ధికి మరి కొద్ది కోట్ల రూపాయలను కేటాయించడంవల్లగాని, ప్రాంతీయ సంఘానికి మరి కొన్ని అధికారాలను సంక్రమింపజేయడంవల్లగాని, ఆ ప్రాంత ప్రజలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ కోర్కెలను ఆశయాలను ఈడేర్చగలవన్న విశ్వాసం పునరుద్ధరణ కాజాలదని తెలంగాణాకు చెందిన 9 మంది పార్లమెంటు సభ్యులు నిన్న రాత్రి ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.
ఈ ప్రకటనపై శ్రీయుతులు జె. రమాపతిరావు, జి. ఎస్. మేల్కోటే, ఎం. నారాయణరెడ్డి, రామేశ్వరరావు, జి. వెంకటస్వామి, జె. బి. ముత్యాలరావు, బకర్ ఆలి మీర్జా, నరేంద్రరెడ్డి శ్రీమతి సంగం లక్ష్మీబాయి సంతకాలు చేశారు.
ప్రజల తీర్పు ద్వారానే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించవలసి వున్నదని వారు చెప్పారు. ఆంగీకృతమైన ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం, ప్రజాభీష్టాన్ని తెలుసుకొనే పద్ధతిని రూపొందించవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు

ప్రధానితో వి. బి. రాజు సమావేశం

ఇదిలా వుండగా తెలంగాణా ఐక్య సంఘటన అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశమై తెలంగాణాపై కేంద్రం చేసిన సరి కొత్త ప్రతిపాదన పట్ల ఆ ప్రాంత ప్రజల అభిప్రాయాలను వివరించారు.

ఒరిస్సా మిశ్రమ మంత్రివర్గం సుస్థిరతకు భంగంలేదని

ముఖ్యమంత్రి ప్రకటన

భువనేశ్వర్, ఫిబ్రవరి 22 : ఒరిస్సాలో మిశ్రమ మంత్రివర్గం సుస్థిరత పట్ల ప్రతిపక్షాలవారు ప్రకటిస్తున్న అనుమానానికి కారణం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఆర్.ఎన్. సింగ్‌దేవ్ నిన్న శాసనసభలో చెప్పారు.
గవర్నర్ బడ్జెట్ ప్రసంగంపై రెండు రోజులపాటు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.
మిశ్రమ ప్రభుత్వం రెండు పార్టీల సాయంతో ఏర్పడినందున విభేదాలు రావడం అసహజం కాదని చెప్పారు.
కొన్ని లక్ష్యాలను నెరవేర్చడానికి తమ రెండు పార్టీలు పెద్ద మనుష్యుల ఒప్పందం కుదుర్చుకున్నవని, తాము విఫలమైనప్పుడు పెద్ద మనిషి తరహాగానే విడిపోతామని శ్రీ సింగ్‌దేవ్ చెప్పారు.

ఉపాధ్యాయుల నిరాహారదీక్

రాష్ట్ర వ్యాపితంగా వర్తకుల హర్తాళ్

రాజమండ్రి

రాజమండ్రి, ఫిబ్రవరి 22 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువస్త్రాలు వంచదారు, పొగాకులపై అమ్మకం పన్ను విధించాలని తలపెట్టినందుకు నిరసనగా గత 18 వ తేదీన రాజమండ్రిలో వాణిజ్య మండలి ఆధేశానుసారం అన్ని వ్యాపార సంస్థలూ, దుకాణాలూ (హోటల్సు, సినిమా కొట్లు) మినహా పూర్తిగా మూసివేసి హర్తాల్ జరిపారు.

పాయింత్రం, కోటగుమ్మంవద్ద సేట్ కందుకూరి వీరేశలింగం అధ్యక్షతను జరిగిన సభ జరిపారు.

సర్వ శ్రీ కొట్టుకి నాగిరెడ్డి, అవాల వెంకటస్వామిరావు, శ్రీకాకుళపు సత్యానందం, మానికి అప్పారావు, బుద్ధరపు సూర్యనారాయణమూర్తి, మేడూరి సత్యనారాయణ ప్రభృతు లిందు పాల్గొన్నారు.

ఆదివారం ఎక్సలుజ మంత్రం ద్వారా వర్తకులకు అజనవరి రికార్డు ప్రాయవటినిన బాధ లేకుండా అధికార్ల బాధలు లేకుండా పాంత్యంగా ఆదాయా వస్తూ వున్న పరిస్థితిలో ఇప్పుడు అమ్మకం పన్ను విధింపు తలపెట్టి కొత్త బాధలు సృష్టించడం ప్రభుత్వం వారికి ధర్మంగాదని ప్రసంగాలలో వక్తలు చెప్పారు. ఈ రాష్ట్ర ఉపసంహరించుకోవలసినదిగా ప్రజలలో అన్ని రంగాల పెద్దలూ సమ్మతిస్తూనే అభ్యర్థించారు. (స్వ.వి.)

కాకినాడ

వస్త్రాలు, పొగాకు, పంచదారలపై ఎక్సైజ్ సుంకానికి మారుగా అమ్మకంపన్ను విధించాలన్న ప్రతి పాదనకు వ్యతిరేకంగా మొన్న యిక్కడ హర్తాల్ జరిగింది.

గణపవరం

గణపవరం, ఫిబ్రవరి 22 : వస్త్రాలు, చక్కెర, పొగాకుపై అమ్మకపు పన్నును విధించడానికి నిరసనగా గణపవరం శ్రీవ్యవహారపేటి వర్తక సంఘం వారి ఆధ్వర్యాన పూర్తిహర్తాల్ జరిగినది. అన్నిదుకాణాలుమూసివేశారు. సంతా తప్పక్షులు శ్రీ రుద్రరాజు సూర్యనారాయణరాజు అధ్యక్షతను సమావేశమై సంఘ సభ్యులందరు తమ అమ్మకం పన్నుపథకం, రిజిష్టరు, లెక్కపుస్తకాలు విశ్వహించుట కష్టమనియు, పనిలేదు కార్తకులు ఈ ఎక్సైజ్ డ్యూటీలవల్ల అనేక ఇబ్బందులకు లోనగుదురనియు పేర్కొన్నారు.

మంగళగిరిలో హర్తాళ్

మంగళగిరివర్తకసంఘములవారు ప్రభుత్వం పొగాకు,పంచదారమిల్లుగుడ్డలమీదవిధించబోవు అమ్మకంపన్నుకు నిరసనగా అన్ని షాపులు మొన్న మూసివేశారు. శ్రీ వింజమూరి వెంకటరత్నం అధ్యక్షతను సభజరిపి ఎక్సైజు డ్యూటీలదులు అమ్మకంపన్ను విధించవద్దని కోరుచూ తీర్మానించారు.

నర్సారావుపేట

వస్త్రాలపై అమ్మకం పన్ను విధింపు పథకానికి నిరసనగా మొన్న యిక్కడ హర్తాల్ జరిగింది. బహిరంగ సభకు శ్రీ పూవాసాంబమూర్తి అధ్యక్షత వహించారు.

నిజాంపట్నం

ప్రభుత్వము వారు పంచదార, మిల్లువస్త్రాలు పొగాకుపై అమ్మకపుపన్ను విధింపదలచి నందున నిరసనగా వర్తకసంఘమువారు మొన్న హర్తాల్ జయప్రదంగా జరిపారు. పిట్టలవాని పాలెం, చందోలులోకూడా హర్తాల్ జరిగింది.

ఏలూరు

వస్త్రాలు, పొగాకు, పంచదారలపై ఎక్సైజ్ సుంకానికి మారుగా అమ్మకంపన్ను విధించాలన్న ప్రతి పాదనకు వ్యతిరేకంగా మొన్న యిక్కడ హర్తాల్ జరిగింది.

కాకినాడ

వస్త్రాలు, చక్కెరి మొదలయినవాటిపై అమ్మకంపన్ను విధించాలన్న ప్రతిపాదనకు నిరసనగా మొన్న యిక్కడ కిరాణాదుకాణాలు, వస్త్రాలదుకాణాలు,స్టాన్షీషాపులుమూసివేశారు

సోంపేట

వస్త్రాల, చెక్కెర, పొగాకు వ్యాపారస్థులు తదితరవ్యాపారస్థులు చేపట్టిన హర్తాల్ జరిపారు. పెద్ద ఊరేగింపు జరిపారు.

శ్రీ కంటుల రామమూర్తి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ పి. అప్పారావు శ్రీ ఆర్. వెంకటేశం, శ్రీ వి. కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

హెప్సా తెగులు అరికట్టే కృషి

వ్యవసాయ శాఖ అధికారి వివరణ

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 22 : "హెప్సాకు సంబంధించిన "పెంకీపురుగు" చాలా మొండి జాతిది. ఆరుమాసములో పంటపొలాలలోని గాకంబుని కోతలైనతరువాత పొలాల్లో మిగిలి పోయిన పరిమిజ్జులలోను, పొలాలచుట్టూ పరివర పంటకాల్వలు, బోదె మరియు ఆశ్రయించి యున్న గడ్డిగామములో తలదాచుకుని ఈ పురుగులు మరుసటంటలలలో పిల్లలు పెడ్తాయి. అందుచే వీటివంశాన్ని బి.హెచ్.సి, అండ్ డి.డి.టి.పొడిగాను, లిక్విడుగానుకూడా ఎక్కువ పర్యాయాలు చల్లడంద్వారా పారిచి వర్తన్నని కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖ అగ్రాసమిస్టు శ్రీ బి. కె. వర్మ పత్రికా విలేఖర్లతో చెప్పారు.

కృష్ణాజిల్లాలో దాన్యాంటు కాలంలో పలివారుపట్లకు, ఉప్పిన పొలాలకు కూడా సోకిన ఈ తాలూకు తెగులు నివారణపై పరిశీలనార్థం కేంద్ర నిపుణుల బృందం జిల్లాలో కంకిపాడు, ఉయ్యూరు, గుడివాడ, మొవ్వ, ఆవినిగడ్డ సమితులలో పరిశీలించి లుక్కడి వ్యవసాయశాఖ అధికారి కార్యాలయానికి వచ్చారు. ఈ బృందానికి నాయకులైన శ్రీ వర్మ యింకా లులా చెప్పారు.

ఈ తెగులు ఉధృతంగానే వున్నది. భారీ ఎత్తున నివారణ, చర్యలకు పూనుకొనుట, ప్రజలు, ప్రభుత్వశాఖ కూడా శ్రద్ధగా అరికట్టే చర్యలు చేపట్టటం చాలా అవసరం. మా బృందం పరిశీలన నివేదిక త్వరలో కేంద్ర ప్రభుత్వానికి అందచేస్తామనులని అన్నారు.

కృష్ణా, గుంటూరు జిల్లాలు తూటాకు తెగులు సోకిన జిల్లాలుగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. నివారణ కార్యక్రమాలు ఖర్చుకు 10 లక్షల రూపాయలకు తగ్గని మొత్తం కృష్ణాకు కావలసి వుంటుంది. దీనిని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, రైతులు పంచలో 50—25—25 పంతులలో భరిస్తారు. తమిదారి పురుగుదాన్యం త్రవ్వకం వల్ల దాన్యపరిమాణం తగ్గింపబడింది.

హెప్సాకు సంబంధించిన పెంకి పురుగు చాలా మొండి జాతిది. అందుచేత మధ్య మధ్య పొలాలను, భారీ స్థలాలను వదిలకుండా ఈ తెగులు సోకిన పంటగాలు యాపటాన్ పంటు చల్లటం చాలా అవసరం అని వ్యవసాయశాఖ వారు చెప్పుకున్నారు.

శ్రీవర్మతోపాటు ఈబృందంలో రాష్ట్ర సస్యసంరక్షణశాఖాధికారి శ్రీ బి. శేషరత్నారం, డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. వెంకట్రామరెడ్డి, జిల్లాఅధికారులు శ్రీ టి. సత్యనారాయణ, పెద్దింకి పూర్ణచంద్రరావు, అగ్రాసమిస్ట్ శ్రీ వై. శివరామకృష్ణయ్య, ప్రత్తి అభివృద్ధి అధికారి శ్రీ టి. జనార్దనరావు వున్నారు.

ప్రజాతంత్ర వారపత్రిక

త్వరలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్వర్యాన ప్రచురణ

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22 :రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ "ప్రజాతంత్ర" పేరుతో ఒక రాజకీయ వార పత్రికను ప్రచురించడానికి నిర్ణయించింది. ఆంధ్ర కాంగ్రెస్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య ఈ వార పత్రికకు సంపాదకులుగా వుంటారు. శ్రీ ఎం. రాజేంద్రనాథ్ ప్రచురణ కర్తగా వుంటారు.

పత్రిక మొదటి సంచిక ఇంకొక నెలరోజులలో వెలువడగలదని తెలుస్తున్నది.

పాలప్రాజెక్టు సిబ్బంది సమ్మె నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 22 :వేతనాల స్కేళ్లను సవరించాలని కోరుతూ ఫిబ్రవరి 26 నుంచి సమ్మె జరుపవలసిందిగా ఉద్యోగులకు పిలుపు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక, పాల ప్రాజెక్టు ఉద్యోగుల సంఘం కార్యవర్గం (ఎ. ఎస్. టి. యు. సి.) నిర్ణయించింది.

వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి లేవీ అన్యాయం

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ ప్రకటన: ఈ పద్ధతిని తొలగించాలని విజ్ఞప్తి

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

సిరిసిల్ల, ఫిబ్రవరి 22 :అర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి ప్రణాళికలను చేపట్టేందుకు ముందుగానే అభివృద్ధి లేవీని వసూలు చేసే పద్ధతిని తొలగించాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ ఆరో మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మహాసభ ఒక తీర్మానాన్ని చదువుతూ వెనుకబడిన ప్రాంతాలలో నీటి పారుదల, విద్యుత్ పథకాల అమలుకోసం అభివృద్ధి లేవీని వసూలు చేయడం అశాస్త్రీయమని, అమానుషత్వమని అభివర్ణించింది. రాయలసీమలో నీటి వెందుల కాల్వ పంట పథకాలకోసం అభివృద్ధి లేవీ వసూలు చేయడాన్ని గురించి తీర్మానంలో ప్రస్తావించారు. రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షులు కూడా ఈ లేవీ నిరసించినా, ప్రభుత్వం మొండిగా ముందుకు పోతున్నదని తీర్మానంలో నిందించారు. ఇలాంటి పథకాలకు జాతీయం చేయబడిన బ్యాంకుల నుంచి నిధులను సేకరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భూమి యాజమాన్యం ప్రయోజనాలను రక్షిత కవులుదార్లకు దాళాలు పరచడానికి వీలుగా హైదరాబాద్ వ్యవసాయ కవులుదారీ చట్టాన్ని సవరిస్తూ శాసన సభ ప్రస్తుత సమావేశంలోనే బిల్లును తీసుకొని రావాలని సమావేశం కోరింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు గత ఏడాది ఈ చట్టంలోని 388 (3) సెక్షన్‌ను దాని క్రింద జారీ అయిన ప్రకటనను కొట్టివేశారు.

దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకున్నది.

సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఆగకుండా చట్టాన్ని తగు విధంగా సవరించాలని కిసాన్ సభ కోరింది.

చట్టానికి విరుద్ధంగా చేసుకున్న బదలాయింపులను క్రమబద్ధం చేయడంకోసం 54 (బి) సెక్షన్‌ను అమలు జరపడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా సభ కోరింది.

ఆంధ్ర ప్రాంతంలో కూడా కవులుదారీ చట్టాన్ని వెంటనే సవరించాలని కిసాన్ సభ పేర్కొన్నది. హక్కులకు సంబంధించిన సరి అయిన రికార్డులు లేనందున ఆంధ్ర ప్రాంతంలో రైతులను నానా ఇబ్బంది పెడుతున్నారని, అందుచేత ప్రభుత్వం వెంటనే సరిఅయిన రికార్డులను సిద్ధం చేయించాలని సభ విజ్ఞప్తి చేసింది.

సి. హెచ్. వెంకట్రామరెడ్డి మృతి

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22 :మద్రాసు కార్పొరేషన్ కార్యదర్శిగా పనిచేసి పదవినుంచి విరమించిన శ్రీ చిట్టెపు వెంకటరామరెడ్డి మొన్నను హైదరాబాద్‌లోని పుట్టి కురుపు ఆసుపత్రిలో మరణించారని తెలపడానికి విచారిస్తున్నాము. వారి వయస్సు 63 ఏండ్లు. మద్రాసు కార్పొరేషన్‌లో ఉద్యోగములో చేరడానికి పూర్వము ఆయన కర్నూలు జిల్లా బోర్డు సభ్యులుగాను, ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యులుగాను వున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

చిన్న రైతులకు రక్షణ

ఆంధ్రప్రదేశ్ రైతు మహాసభ విజ్ఞప్తి

సిరిసిల్ల, ఫిబ్రవరి 22: దేశంలోని పెద్దబ్యాంకులన్నింటిని జాతీయం చేయాలని, వాటిద్వారా లభించే పరపతితో మూడు వంతులు వ్యవసాయ రంగానికి జేరాలి యుండాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వై.వి. కృష్ణారావు మొన్నిక్కడ అభ్యర్థించారు. ఆరు ఆంధ్రప్రదేశ్ రైతు మహాసభకు అధ్యక్షత వహిస్తూ నూతన సాంకేతిక విజ్ఞానం ఫలితంగా వ్యవసాయరంగంలో ఖర్చులు పెరిగి చిన్నరైతులు హెచ్చుదిగుబడి పంటలపై పెట్టుబడి పెట్టలేక పోతున్నారని ఇందువల్ల ధనిక భూస్వాములు పేద రైతుల మధ్య ఆర్థిక వ్యత్యాసం పెరిగి పోతున్నదని ఆయన అన్నారు.

ఈ కారణంగా క్రమంగా సన్నకారు రైతాంగం వ్యవసాయ రంగం నుంచి గెంటి వేయబడే ప్రమాదం రానున్నదని ఆయన హెచ్చరించారు.

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రాని నారాయణరెడ్డి రైతు సంఘం యొక్క కొడవలి గుర్తుగల ఎర్ర జెండాలను ఎగుర వేయడంతో ఈ సభ ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే యీ సభకు 500 మందికి పైగా ప్రతినిధులు అన్ని రాష్ట్రాలనుంచి హాజరైనారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు స్థానిక న్యాయవాది శ్రీ కె. భూమయ్య స్వాగతం పలికారు. రాష్ట్రవైద్య సంఘం కార్యదర్శి శ్రీ ఆరుట రామభద్రారెడ్డి తన నివేదికను సమర్పించారు.

రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి, మాజీ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ ప్రభృతులు నుంచి వచ్చిన సందేశాలను పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చదివి వినిపించారు.

బంజరు భూముల పంపిణీ వ్యవహారం కాగితాలపైననే ఉన్నదని, రైతాంగం విప్లవాత్మక మార్గాలను అనుసరించనిదే ఈ భూములు తమ స్వంతం చేసుకోలేరని శ్రీ రాని నారాయణరెడ్డి అన్నారు. శ్రీ వానిలా గోపాల్కృష్ణయ్య పంపిన సందేశంలో రైతులకు వామపక్షప్రజాస్వామ్య శక్తులు సమైక్యమై ప్రభుత్వం అందులో భూస్వాములు, పెట్టుబడిదారీవర్గాలు అనుసరిస్తున్న దోపిడి విధానాన్ని అంతం చేయడానికి పోరాడాలని, సత్వరమే బంజరు భూములను అన్యాయంగా ఆక్రమణచేసుకునే భూస్వామ్య వర్గాలను భూసంస్కరణలు అమలు జరుగకుండా ప్రయత్నం చేస్తున్నారని శ్రీ వానిలాల వారి సందేశంలో అన్నారు.

చిన్న రైతులకు రక్షణ కల్పించేవిధంగా భూపరిమితి చట్టాన్ని సవరించాలని ఇది జరుగక పోతే గ్రీన్ రెవల్యూషన్‌వలన విపరీత

(మిగతా రేపు కాలంలో)

భారత ప్రభుత్వము

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్, మినిస్ట్రీ ఆఫ్ లేబర్, ఎంప్లాయిమెంటు అండ్ రీహాబిలిటేషన్,

సెంట్రల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి

(నకుల నెం 5/70. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల్వారా తేదీ 11-3-70 లోగా హెడ్ ఆఫీస్ మినిస్ట్రీ యందుగల నాన్—పార్టిసిపేటింగ్ ఆఫీసులలో కాన్‌స్టేబుల్స్ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు తాత్కాలికమైనవి. కాని నిరవధికముగా పొడిగింపబడుచుండవచ్చును. వీరు ఇండియాలో యెచ్చటనైనను ఉద్యోగము చేయవలసియుండును. జీతము : రు. 85—110 మరియు యితర అలౌన్సులు. వయస్సు : తేదీ 31—8—70 నాటికి 20—25 యేండ్లు. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు 5 యేండ్లు సడలింపబడును. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానము. ప్రాంతీయ భాషలో నేర్పు ప్రత్యేకార్హతగా గుర్తింపబడును. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనాలో తమ దరఖాస్తులను దాఖలుచేయవలెను. ఈ పారము నమూనాను సమీపమందలి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజినుండి పొందవచ్చును/కాని పంపికోనవచ్చును. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల్వారా దాఖలుగాని దరఖాస్తులు గుర్తింపబడవు. ప్రభుత్వోద్యోగమునందున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తులు, సరియైన అధికార్యద్వారా సెంట్రల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ, 2/3, కుందన్ మాన్షన్, ఆసఫ్ అలీ రోడ్, న్యూఢిల్లీ వారికి పంపవలెను.

davp 591(57)/69

పిల్లల చదువులు మనకో సమస్య కాదు! నేడే శ్రీగిరిజా గైడ్ తీసుకోండి!

"శ్రీ గిరిజా గైడ్సు" 3,4,5 తరగతులకు అత్యుత్తమ పరీక్షా పుస్తకములు!

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సాతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

DOL-327 TEL

మ్యూరియేట్ పొటాష్ 60% K

సిరిని సమకూర్చే ఎరువు పొటాష్

అత్యధిక పరిపంట దిగుబడికి, హెచ్చులాభాలకు

మ్యూరియేట్ పొటాష్ అనివార్యమైనది

పరి నాట్లకు ముందు

మ్యూరియేట్ పొటాష్ ఎకరానికి 40 కి. గ్రా అమ్మోనియం సల్ఫేటు లేదా డై అమ్మోనియం ఫాస్ఫేటు కలిపి వాడాలి

నాటిన 3-4 వారాల తర్వాతన్నూ, 6 వారాల తర్వాతన్నూ మొత్తం 36—40 కి. గ్రా. మ్యూరియేట్ పొటాష్ తో యూరియా కలిపి వాడిన పొడవైన కంకులు, బరువైన గింజలు, అత్యధిక దిగుబడి వచ్చును.



దేశమంతటా జరిగిన పరిశోధనలలో పొటాష్ పంటలపై వాడుటవల్ల 15 % పంట దిగుబడి పెరిగింది. మీరు నేడే పొటాష్ వాడుట మొదలు పెట్టండి.

వివరాలకు

ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్

పోస్ట్ బాక్సు నెం 1533 సికింద్రాబాదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనములశాఖ

ప్రకటన

తి. 10—3—1970 నంలో సాయంత్రము 3 గంటలవరకు సీలువేసిన కొటేషనులు పట్టికలో వివరించబడిన రేవులయొద్ద వస్త్రాల వసూలు చేసుకొనే హక్కు కొరకు ఒక సంవత్సరము (అనగా 1—4—1970 నుండి 31—3—1971 వరకు) వరకు వాహనములు, సరుకులు, జంతువులు లేక ప్రయాణికులు మొదలగువాని దాటించుటకు రాజమండ్రి డివిజన్, రహదారుల భవనముల శాఖ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే తీసుకొనబడును అట్టి కొటేషనుతోడ ధరావతుగా రూ. 18000/— "రెవిన్యూ డిపాజిట్సు" శాఖకు జమకట్టబడిన చలానయును, రూ. 1,50,000 ల కీయబడిన మోతుబరి పత్రీ కేటుమ వంపవలెను. నిరవధి ధరావతుతోగాని, మోతుబరితో గాని పంపిన కొటేషను లంగీకరింపబడవు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు, కొటేషనులలో దేనినైనను తిరస్కరించు లేక అంగీకరించు హక్కును రిజర్వు చేసికొనియున్నారు. స్వయముగా రేవు నడిపే విపరమైన కరతులు ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారి ఆఫీసునుండి పనివేయు కాలములో 28—2—70 నాకు తెలిసికొనవచ్చును.

రాజమండ్రి బొబ్బర్లంక వగైరా రేవులు అనగా
1 స్టీమ్ ఫెరీ—రాజమండ్రి—బొబ్బర్లంక మధ్య (తాడాపల్లి వరిపెలితో కలిసి)
2 —డిటో — రాజమండ్రి —కొవ్వూరుల మధ్య
3 వానరేవు—విజ్జేశ్వరము—బొబ్బర్లంక మధ్య
4 నానరేవు—బొబ్బర్లంక—ధవళేశ్వరం మధ్య

ప్రత్యేక కరతులు
గెలిచిన కొటేషనుదారుడు
1. నిర్ణయించిన ఫారములో "బిడ్ బాండ్" వారి యివ్వవలెను.
2. రు. 5000/—ప్రభుత్వమునే నియమించబడిన మేస్త్రీలను భరించుటకు ఈయవలెను. (మినహాయింపును యివ్వబడదు) అంతకు మించి కావలసిన ధనముకూడా ఇవ్వవలెను.
3. పాట మొత్తములో ఒకటి శాతం రేవుల యొద్ద సౌకర్యార్థము వెల్లించవలెను. (ఇది లిఖిత యూదుబడదు)

ప్రతిపాదించబడి యున్న పన్ను వివరము	ప్రస్తుతము విధించబడుతున్న పన్నురేటు సర్కారు భూమి కిస్తు పై ప్రతిఆర్థసంవత్సరమునకు	1—4—70 నుండి ప్రతిపాదించబడిన పన్నురేటు సర్కారు భూమికిస్తు పై ప్రతి సంవత్సరమునకు
1. సాధారణ వనులకు పన్ను	1%	2%
2. విద్యా విషయములకు పన్ను	సాధారణోద్దేశములకైన పన్నులో 20% చొప్పున	పైపన్నులో నూటికి 20 రూపాయి చొప్పున.

పై సవరించిన షెడ్యూల్లు వసూలించి విధించబడు సాధారణ ఆస్తిపన్నుపై 1960 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చట్టములోని 20 వ సెక్షన్ ప్రకారము గ్రంథాలయపన్ను ప్రతిరూపాయికి 0—04 చొప్పున విధించబడును.

(సం) వి. వి. రాఘవరావు,
కార్యదర్శి,
తిరుపతి పురపాలక సంఘము.

తిరుపతి పురపాలక సంఘము

నోటీసు

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టములోని సెక్షను 81 (2) ననుసరించి ప్రకటించబడిన నోటీసు.

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయడమేమనగా 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలికల (చట్టము Act VII of 1965) లోని 81 వ సెక్షన్ ననుసరించి, మరియు తే 27—2—69 ది యం. యస్. నెం. 179బరు గల గవర్నమెంటు వారి వుత్తరువులో ఆదేశించిన ప్రకారమున్నూ తేది 16—2—70 గల తీర్మానము నెం. 625 బరులో తిరుపతి పురపాలక సంఘమువారు ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టముయొక్క నిబంధనలు వాటిపై జారీచేయబడిన రూల్సు ననుసరించి ఆమోదించిన షెడ్యూళ్ళలో సవరించిన రేట్లప్రకారము తిరుపతి పురపాలక సంఘ పరిధిలోని వ్యవసాయభూములపై ఆస్తిపన్నును తే 1—4—70 ది నుండి ప్రతి ఆర్థిక సంవత్సరమునకు విధించుటకు తీర్మానించుకొని యున్నది. ఈ నోటీసు ప్రకటన తేది లగాయతు ఒకనెలరోజులలోగా ఆక్షేపణలున్నయెడల తిరుపతి మునిసిపల్ కౌన్సిలువారికి శెక్రటరీవారి ద్వారా లిఖితపూర్వకముగా దాఖలుచేయవలయును. సకాలములో రావి ఆక్షేపణలు విచారించబడవు.

ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము యొక్క 85(4) నిబంధనల ప్రకారమున్నూ తిరుపతి మునిసిపల్ యీరియాలో ప్రత్యేకముగా వ్యవసాయమునకు మాత్రము వుపయోగపడుచున్న భూములపై 1—4—1970 వ తేదినుండి సంవత్సరపున్నను విధించబడుటకు.

(సం) టి. హనుమంతరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి)
(Buildings) స్పెషల్ డివిజన్, కాకినాడ. (ఎ. సి.) రాజమండ్రి.

(5వ కాలం తరువాయి)

పరిణామాలురాగలవని శ్రీ కృష్ణారావు తమ అధ్యక్షోపన్యాసంలో అన్నారు. బ్యాంకులన్నింటిని జాతీయం చేయడంతోపాటు చిన్న రైతులకు, కవులుదారులకు అధిక పరపతి లభించేటట్లుగా వాణిజ్య బ్యాంకులకు సత్వరమే ఆదేశాలు వెళ్ళాలన్నారు.

సహకార పరపతి సంస్థలు నుంచి రాజకీయంగా పలుకుబడి కల్గిన వర్గాలకుమాత్రమే పరపతి లభిస్తుందని అన్నారు. రైతులకు లభించిన పరపతి అవసరాలనుబట్టి కావలసినంత సహాయం చేయాలిగాని ఆస్తినిబట్టి కాదని కృష్ణారావు చెప్పారు.

ఈ పరపతికి ప్రభుత్వమే హామీకి నిలబడాలన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయించి ఈ ధర కనీసం మూడు సంవత్సరాలు అమలులో ఉండేటట్లు చూడాలని అన్నారు. భూమిశిస్తు రద్దుచేసి ఆదాయాన్నిబట్టి అంచనాలవారీ పన్నువిధించే విధానం అనుసరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పొగాకు అమ్మకంకోసం ఒక బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రవాణిజ్య సంస్థ పొగాకు కొనుగోలు చేయనందువల్ల రైతుల వద్ద బాగా నిల్వలు పేర్చడి వారు విపరీతంగా వెచ్చించబడుతున్నారని అన్నారు.

టివియస్ -బాడీ నిర్మాణపు సంస్థ నివేదన. సరికొత్త డిజైనుల విస్తృతశ్రేణి





మీరు టివియస్‌ను విశ్వసింపవచ్చు

TVS



మీరు మీ డిజైనును కోరినా టివియస్ వారిదైతే నిర్భయంగా వుండవచ్చు. ప్రతి బస్ బాడీ పాకులను కుదుపులను తట్టుకొని పైరులు, పెట్రోలు ఇతర నూనెలమీది ఖర్చులు తగ్గించి గడగడ శబ్దం లేకుండా చిల్లకొట్టి సౌకర్యంగా సుఖదాయకంగా వుంటుంది.

టివియస్ బాడీ నిర్మాపక సంస్థవారి వికాస విభాగము బాడీ నిర్మాణపు సాంకేతిక విజ్ఞానంలో నిరంతరము పురోగమిస్తూ మీ బస్ బాడీ పెట్రోలు ఇతర నూనెల ఖర్చు తగ్గేటంత చులకనగాను తేలికగాను వుంది రూపలావణ్యాన్ని అత్యధికంచేసే వాయునిరోధకశక్తి అత్యధికంగా వుండునట్లు గాలి దూసుకుపోయేలాగ స్ట్రీమ్‌లైన్డ్ కావింపబడుతుంది.

టివియస్ వారు విశిష్టతకు పరీక్ష కావింపబడిన ముడిపదార్థాలనే వుపయోగిస్తారు. దీర్ఘకాలం మన్నే యమ్మయన్ సీటులను త్రుప్పుపటకుండా వాతావరణాలకు వంగిపోకుండా మన్నికకు హామినిచ్చేటట్లు ఊరబెట్టి రక్షక పూతకల్గిన కలపను మాత్రమే వుపయోగిస్తారు.

మీ బస్ బాడీ ఉత్కృష్టంగా వుందని హామినివ్వటానికి తెలివరికి ముందు ప్రతి బండీ అతి తీవ్రంగాను ఉగ్రంగాను పరీక్ష కావింపబడును. డిజైనులు ఆమోదించి అమర్చి నిర్మించడానికి ముందు బండి తిరిగేటప్పుడు రోడ్ టెస్ట్ కావింపబడును.

మీరు మీ బస్ బాడీ టివియస్ వారిచే నిర్మించుకుంటే 45 సంవత్సరముల బాడీ నిర్మాణానుభవంతో ప్రోత్సాహపూరితమైన టివియస్ దాతుర్యంకూడా లభిస్తుంది మీకు.

సుందరమ్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్, మధురై
(టివియస్ కంపెనీల గ్రూపుకు చెందిన సంస్థ)

టివియస్—భారతదేశపు సుప్రసిద్ధ బాడీ నిర్మాపక సంస్థ

31-5300

20 కోట్ల టన్నుల ఇనుము ఎగుమతి

జపాన్‌తో ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 :

జపాన్‌కు 20 కోట్ల టన్నుల ముడియినుమును దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఎగుమతి చేయటానికి వచ్చే నెలలో భారత దేశం జపాన్‌తో ఒప్పందం చేసుకోనబోతోంది

ఈ ఒప్పందం విషయమై కొంతకాలంగా సంప్రతింపులు జరుగుతున్నాయి. ముడి ఇనుము ఎగుమతికై ప్రపంచంలో యింత వరకు కుదిరిన ఒప్పందాలలో యిదే అతిపెద్దదని తెలుస్తున్నది.

ఒప్పందానికి తుదిరూపం యివ్వటానికి, ముఖ్యంగా ధరల విషయం ఖరారు చేసుకొనటానికి ప్రభుత్వ లోహాల సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. భన్ మార్చి 5వ తేదీన టోక్యో వెడుతున్నారు.

20 కోట్ల టన్నుల ముడి ఇనుమున్న భారత దేశం వరసగా సంవత్సరానికి 1 కోటి 70 లక్షల టన్నుల చొప్పున 15 సంవత్సరాలలో పూర్తిచేస్తుంది.

జపాన్‌లో బ్రహ్మాండమైన ఉక్కు పరిశ్రమకు అవసరమైన యినుములో 25 శాతం మొత్తాన్ని భారత్ నుండి కొనుగోలు చేయటానికి జపాన్ అంగీకరించింది. ఈ దీర్ఘకాలిక ఒప్పందం కింద అవసరమైన ముడియినుమును కైలదిళ్ళు, కిరిబురు, బరాజాంబా, డైటారీగుహల నుండి సరఫరాచేస్తారు.

1969—70లో భారత దేశం నుండి జపాన్ సంవత్సరం 1 కోటి 70 లక్షలటన్నుల ముడి యినుము ఎగుమతి అవుతుంది. దీనితో ఒకకోటి అయిదు లక్షల టన్నుల యినుము భారత ఖనిజ, లోహాల సంస్థద్వారా జరుగుతుంది. 1970—71లో 2 కోట్ల పదిలక్షల టన్నుల ముడియినుము ఎగుమతి అవుతుంది. ముడియినుము ఎగుమతిపరంగా 100 కోట్ల రూపాయల విదేశీ మారకం లభిస్తుందని అంచనా.

ముడియినుము ఎగుమతి కార్యక్రమం జయప్రదం కావాలంటే పరిమాణంగా దేవులను అభివృద్ధి చేయవలసి వుంటుంది. అందుచేత ముడియినుము ఎగుమతి కార్యక్రమాన్ని ఏడు కొన్ని నిర్ణీత రేవుల ద్వారానే జరుపాలని నిర్ణయించారు. ఈ నిర్ణీత రేవులలో పారాదీప్, వరదీన్, విశాఖపట్నం, మద్రాసు, మంగళూరు వున్నాయి.

ప్రస్తుతం విశాఖపట్నం రేవు నుండి అత్యధికంగా ముడియినుము ఎగుమతి అవుతున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: బీహార్ ముఖ్యమంత్రి దరోగారాయ్ నిన్న ఢిల్లీకివచ్చారు. ఆయన శ్రీయుతులు జగజీవన్‌రాంతోను దేవన్‌తోను, సత్యనారాయణ్‌సిన్హా, ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్‌లతో చర్చలు జరిపారు.

తక్కువ ఖర్చుతో వ్యాధుల నివారణ

ఆసియా-పసిఫిక్ ప్రాంతం సర్జనుల సభలో గిరి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : తక్కువ ఖర్చులో ప్రజలకు శీఘ్రంగా వ్యాధులను నయంచేసే వైద్య విధానాన్ని రూపొందించవలసి వున్నదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు అన్నారు.

వైద్య సదుపాయాలు సభ్యతాలను రూపొందించేటప్పుడు సామాన్య మానవుల అవసరాలను మనం విస్మరించరాదు. అని శ్రీ గిరి ఫ్లాస్టిక్ సర్జన్లు ఆసియన్ పసిఫిక్ మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు. ఇలాంటి మహాసభ భారత్‌లో జరగడం ఇదే ప్రథమం.

14 దేశాలనుంచి సుమారు 40 మంది ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్లు, పెక్కుమంది భారతీయ శాస్త్ర చికిత్సా నిపుణులు ఈ సభకు హాజరయ్యారు. జపాన్, బ్రిటన్, అమెరికా ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, పశ్చిమ జర్మనీ, ఇటలీ మున్నగు దేశాలకు చెందిన ప్రముఖ వైద్యులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు.

నాలుగురోజులపాటు జరిగే ఈ సభలో ప్లాస్టిక్ సర్జరీకి సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుపుతారు.

భారత్ చాలా పేద దేశమని, తన పరిమితమైన వనరులను ఉత్తమమైన పద్ధతిలో వినియోగించుకోవలసి వున్నదని, ఖరీదైన వైద్య విధానాన్ని భారత్ భరించలేదని రాష్ట్రపతి అన్నారు.

దేశ వనరులు పెరుగు పడగానే భారత్‌లోని సర్జన్లు విదేశాలలోని ప్రగతిని అందుకోగలరని ఆయన అన్నారు.

గిరిజన పెట్టుబడి సంస్థ మూతపడేస్థితి

13 ఏళ్ల ఆదాయం పన్ను ఒక్కసారిగా చెల్లించవలసిన పరిస్థితి ఫలితం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 22:

ఆంధ్రప్రదేశ్ గిరిజన పెట్టుబడి సంస్థ, దానితోపాటు శ్రీకాకుళంజిల్లాలోని గిరిజన సంక్షేమ సహకార సంస్థలు మూతపడే ప్రమాదం ఏర్పడింది.

ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ల బెడద ముమ్మరంగా ఉన్న విషయం తెలిసిందే.

ఎపెక్స్ సహకార సంఘంపై గత 13 సంవత్సరాలుకూడాను ఒకేసారిగా భారీ మొత్తాన్ని రాబడి పన్నుగా విధించడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. సంఘం నిర్వహణ పెట్టుబడి సుమారు రు. 12 లక్షలు కాగా, దానిపై ఇప్పుడు రు. 13 లక్షలు రాబడి పన్ను విధించబడింది.

ఈ సంస్థకు అనుబంధంగా ప్రస్తుతం 18 సమగ్రమైన సహకార సంస్థలు పని చేస్తున్నాయి. ఇవి కాక ప్రాథమిక సంఘాలు ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో నిరక్షరాస్యులైన 30 వేల మంది గిరిజనులు వీటిలో సభ్యులు.

బలిమెల ప్రాజెక్టు 19% నిర్మాణం పూర్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలు సమిష్టిగా నిర్వహిస్తున్న బలిమెల ప్రాజెక్టు నిర్మాణం ఇంతవరకు 19 శాతం పూర్తి అయింది.అని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

ఈడాం నిర్మాణం 1973 జూన్ నాటికి పూర్తికాగలదని భావిస్తున్నారు. అయితే 1972 నుంచి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి నీటిని వినియోగించుకోవచ్చు.

1969 మార్చి ఆఖరు వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు 6.82 కోట్లు. రాష్ట్రం మొత్తం కోటా రు 12 కోట్లు.

హెచ్. ఎం. టి. చే ట్రాక్టర్ల ఉత్పత్తి సమస్య

త్వరలో కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: పిఎడబ్ల్యూ యంత్రపరికరాలసంస్థ చెక్ 20 హెచ్.సి. ఒటా ట్రాక్టరు నిర్మించాలా లేక కేంద్ర యాంత్రిక ఇంజినీరింగ్ పరిశోధనా సంస్థకు చెందిన ప్రోటోటైప్ ట్రాక్టర్ల తయారీకి అనుమతించాలా అన్న విషయంపై కేంద్ర మంత్రివర్గం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది.

ప్రభుత్వ రంగంలోని ఫ్యాక్టరీలలో పని యోగదాన్ని పెంచి వినియోగించే ప్రయత్నంగా ట్రాక్టర్ల ఉత్పత్తికి సింబోల్‌లోని హెచ్. ఎం. టి. సంస్థ దుర్గాపూర్‌లోని గ్రూపులు, అనుబంధ యంత్రాల సంస్థలతో సహకరిస్తున్నది.

ఒటా రకం ట్రాక్టర్ల ఉత్పత్తి చేయాలన్న హెచ్. ఎం. టి. అభిప్రాయం ఇటీవల వివాదాన్ని రేకెత్తించింది. చెక్‌సహకారం ప్రతిపాదనను ఆమోదించడంవల్ల భారతీయ సమానాదర్శాలను నిరుత్సాహపరచడం జరగలదని వాదింపబడిన దృష్ట్యా ఈ విషయం కేంద్ర మంత్రివర్గం నిర్ణయానికి పంపబడింది.

హెచ్. ఎం. టి. ప్రతిపాదనకు కేంద్ర మంత్రిత్వశాఖ ఆమోదించిందని చెక్‌స్లవాకియా సహకారానికి అనుమతించవలసిందిగా కేంద్ర మండలికి సిఫార్సు చేసిందని తెలియవచ్చింది.

నక్సలైట్ల దాడి ప్రతిఘటన

సింగోడి గ్రామస్థుల సాహసికి చర్య

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : గత గురువారం రాత్రి ఒరిస్సా సరిహద్దులో శ్రీకాకుళం జిల్లాలోని సింగోడి గ్రామంలో, గ్రామస్థుల సాహసిక ప్రతిఘటనవల్ల సాయుధులైన నక్సలైట్ల దోపిడి యత్నం నివారింపబడింది

కాకీ దుస్తులు ధరించిన 15 నుంచి 20 మంది పొడుగు నక్సలైట్‌లు పిఠాపూర్—పోలీ రోడ్డులోని సింగోడి గ్రామంలో ఒక భూస్వామి ఇంటిపై దాడి చేశారు.

గ్రామస్థులు సకాలంలో రాళ్లు కర్రలతో నక్సలైట్లను ఎదుర్కొన్నారు. గ్రామస్థులను భయపెట్టేందుకుగాను నక్సలైట్లు నాటు బాంబులు కూడా ప్రయోగించారు.

కాని గ్రామస్థులు చలించక నక్సలైట్లను విజయవంతంగా ప్రతిఘటించటంతో, నక్సలైట్లు పారిపోయారు. ఆస్తి నష్టంగాని ఎవరికీ గాయాలు తగలడం కాని జరగలేదు. పారిపోయిన నక్సలైట్లకోసం పోలీసులు ఇప్పుడు గాలిస్తున్నారు.

నక్సలైట్లను గ్రామస్థులు ఎదుర్కొని దోపిడీ జరగకుండా నివారించడం బహుశా ఇదే మొదటిసారి అని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

"కార్వార్ రేవు అభివృద్ధి"

మైసూరు రేవు అభివృద్ధి మండలి ఏకగ్రీవ తీర్మానం

బెంగుళూరు, ఫిబ్రవరి 22: బళ్ళారి, హొస్పేటలలోని ఇనుప గనులకు దగ్గరగా నున్న కార్వార్ రేవును త్వరితంగా అభివృద్ధి చేయాలని మైసూరు రేవుల అభివృద్ధి సలహా సంఘం ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ రేవునుంచి యినుము ఖనిజం ఎగుమతికి సంబంధించి నిర్దేశకసంతయారుచేసి, కేంద్రానికి సమర్పించాలనికూడా యీ అభివృద్ధి మండలి సూచించింది.

ఇటీవల కార్వార్ రేవును ఒక జపాను కంపెనీ సర్వేచేసింది. ఆ కంపెనీ నివేదికను యీ నెలాఖరుకి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించటం జరుగుతుంది.

రాష్ట్రీ ఫిలిం అవార్డులు: ఎంట్రీల గడువు పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ఉత్తమ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నిక చేసేందుకుగాను ఎంట్రీలను పంపేగడువు ఫిబ్రవరి 20 నుంచి రెండురోజు మార్చి 10వ తేదీదాకా పొడిగింపబడింది. రాష్ట్ర అవార్డుల నిమిత్తం పంపే చలన చిత్రాలన్నీ ఆ తేదీలోగా పౌరసంబంధాల శాఖ డైరెక్టర్‌కు చేరవలసి వుంటుంది.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

(మన పేజి తరువాయి)

న్నదని శ్రీ భాస్కరరావు అన్నారు. ప్రజా స్వామ్యానికి ప్రమాదకరంగా పరిణమించిన ప్రస్తుత నాయకత్వాన్ని ఈ సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. ఆర్. బి. నరసింహారావు స్వాగతం పలుకుతూ దేశంలో ఇప్పుడు ప్రజాస్వామ్యం లేదు, ఆరాచకమే నెలకొని వున్నదని అన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ టి. లక్ష్మీ నరసయ్య, శ్రీ పి. శివరామకృష్ణ లున్నూ ప్రసంగించారు.

కాంగ్రెస్ సంస్థలో సభ్యత్వాలను చేర్పించవలసిందిగా కార్యకర్తలను ఈ సమావేశంలో కోరారు.

వెయ్యిమంది కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

కొత్త కాంగ్రెస్‌కు మద్దతు: ఉత్తర్ పి. సి. సి. కార్యవర్గ తీర్మానం

సమావేశంలో పెదిగలభా: తీర్మానం ఆమోదించలేదని ఇదరునాయకులపకటన

లఖ్‌నవ్, ఫిబ్రవరి 22 : శ్రీ లక్ష్మీనారాయణ్ అధ్యక్షతనగల కొత్త కాంగ్రెసుపార్టీని బలపర్చాలని ఉత్తర్‌ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

నిన్న రాత్రి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశం జరిపి నిర్ణయం తీసుకున్నది. సమావేశానికి శ్రీ నీలమణి రఘురాయ్ అధ్యక్షత వహించారు. కాంగ్రెసుపార్టీ రెండుగా చీలిపోయిన తరువాత ఉత్తర్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సమావేశం జరగటం ఇదే మొదటిసారి. ఇంతవరకు ఉత్తర్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఎటువైపు మొగ్గు చూపలేదు.

సమావేశం తరువాత శ్రీ రఘురాయ్ విలేఖరులతో ప్రసంగిస్తూ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలోని అధిక సంఖ్యాక సభ్యులు బొంబాయి కాంగ్రెసు మహాసభలకు వెళ్లిన విషయం కార్యవర్గం గుర్తించిందని అన్నారు.

నిన్న రాత్రి సమావేశంలో శ్రీ బిజాపట్నాయక్, శ్రీమతి నందినిసత్పతి, శాసనసభలో కాంగ్రెసుపక్ష నాయకుడు శ్రీ వినాయక్ ఆచార్యతోసహా 23 మంది సభ్యులు హాజరైనారని ఆయన తెలిపారు. కార్యవర్గం సభ్యుల మొత్తం సంఖ్య 32.

నేడు సమావేశం జరిపే ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశంలో కొత్త కాంగ్రెసును బలపర్చాలని కార్యవర్గం చేసిన తీర్మానాన్ని సమర్థించగలరు.

సమావేశానికి పరిశీలకుడుగా హాజరైన కొత్త కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ దర్బారాసింగ్ ప్రసంగిస్తూ ప్రధాని ఇందిరా గాంధీకి బలం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో గలభా

స్వరాజ్‌భవన్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం జరిగింది. సంస్థా కాంగ్రెస్, కొత్త కాంగ్రెసు మద్దతుదారుల ఒకరొకరు కేకలు వేసుకుంటూ, నినాదాలు చేస్తున్న కారణంగా చాలా సేపు సభా కార్యక్రమం కొనసాగలేదు.

కొంతసేపు పూర్తిగా గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఇరు వర్గాలవారు ఒకరు వొకరు తోసుకుంటూ నెట్టుకుంటూ గడిపారు.

దినఫలం

మాతన వ్యవహారాలకు: ఫిబ్రవరి 23 సోమవారం—మంచిది. 24 మంగళవారం సాయంత్రం గం 7.33 వరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: ఫిబ్రవరి 23 సోమవారం తిథిమంచిది. నక్షత్రం సామాన్యం. (శ్రీవత్స యోగం మంచిది.) 24 మంగళవారం—సాయంత్రం గం 7.33 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. (సౌమ్యయోగం మంచిది.)

(సర్వ దృమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: ఫిబ్రవరి 23—వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉంటాయి. కాని తరువాత క్రమంగా అనుకూలంగా మారతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడంవలన ముప్పుందని యిబ్బంది కలుగు తుంది. ప్రయత్నాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగు తుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

23 2-1970 సోమవారం

శక సం. 1891 ఫాల్గుణ మాసం 4

మేషం

రావలసినడబ్బుమీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమపడుకు గురికాగలరు. దైవకార్యాలు నెరవేరతాయి. అశ్వినీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది ప్రయత్నాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి కృత్తికానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు

మిథునం

వృత్తి వ్యాపారాల్లో అదాయంకంటే అప్పులే అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఆర్ద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సురుకుగా సాగుతాయి రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి సంతోషకరమైన వార్తలు వింటారు ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది

సింహం

అన్ని వ్యవహారాల్లోను మీ క్రమకు తగిన ఫలితం లభిస్తుంది కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి నూతన విషయాలను తెల్సుకొంటారు పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

కన్య

అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

తుల

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ ఎక్కువ, ప్రయోజనం ఉండదు. ప్రయాణాలువాయిదా వేయడం మంచిది. అధికవ్యయ జరుగుతుంది. ఆందోళన కలుగు తుంది. తదనిష నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. అనూరాధానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. పూర్వాషాఢానక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

మకరం

అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కుంభం

అన్ని వ్యవహారాల్లోను ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. స్వాతీనక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. అనూరాధానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—మహా

పాల కార్డుల జారీ పద్ధతి

విజయవాడ మిల్క్ కార్డు హోల్డర్స్ సంఘం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 24: విజయవాడ మిల్క్ కార్డు హోల్డర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నేటి ఉదయం సంఘం అధ్యక్షులు శ్రీ టి. విశ్వనాథరావు అధ్యక్షతన జరిగింది.

ప్రస్తుతం వున్న పాల కార్డుల స్థానంలో కొత్త కార్డులు జారీ చేయడానికి పాల ప్రాజెక్టు అధికారులు తలపెట్టారని ఇది మన్నికకు, నిలవజాలదని, కాగా వినియోగదారులకు అదనపు ఖర్చు అవుతుంది కనుక ఏది పైసల ఖర్చుతో పాత కార్డుల రిస్యూవల్‌నే కొనసాగించాలని కోరుతూ తీర్మానించారు.

పట్టణంలో అవసరమైన ప్రాంతాలలో కొత్త పాల కేంద్రాలు నెలకొల్పాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పేపర్ కాలంలో అన్ని ముఖ్యమైన పాలకేంద్రాలలో మజిక విక్రయమును ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

డాక్టర్ వై. ఆర్. శర్మను సంఘ ప్రధాన కార్యదర్శిగను, శ్రీ పి. నాగేశ్వరరావును సంయుక్త కార్యదర్శిగను ఎన్నుకున్నారు. శ్రీయుతులు సర్వా చిదంబరశాస్త్రి ఎ. రమణారావు, కె. సత్యనారాయణలను వ్యాయసలహా దార్లుగను, కె. ఎస్. డి. ఎం. నరసింహారావును ఆడిటర్‌గాను ఎన్నుకున్నారు.

సినిమాలో సమైక్యతా గీతం

కొందరు పెద్దకులఆగ్రహం

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 : 'సమైక్యత' ప్రాతిపదికగల ఒక తెలుగు చలన చిత్రంలోని పాట గురువారంరాత్రి యిక్కడి ఒక సినిమా థియేటర్‌లో కొంతమందికి దారి తీసింది.

ఈ పాట ప్రదర్శింపబడుతున్నప్పుడు ప్రేక్షకులలో గల కొంత మంది తెలంగాణా పేర్పాటువాదులు అకస్మాత్తుగాలేచి స్క్రీన్‌లోకి వెళ్లి ప్రొజెక్టర్‌ను తగులబెట్టే ప్రయత్నం చేశారు.

అక్కడ గల యిరువురు పోలీసులు వీరిని అడ్డుపు చేయలేకపోగా అదనపు పోలీసు బలగాలు రప్పింపబడినాయి. కొంత మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని తర్వాత వదిలి పెట్టారు.



Which other medium can reach millions like him in 14 languages at so little cost?

Millions in this country do not know English. Does your message have to go unheard? Not the least bit! There are 3,924 publications—Dailies and Periodicals—that can bring your goods and services to their attention in as many as 14 different languages of India.

There are 105.5* million Indians today who can read and write.** They do not all own radios or go to the cinema; but 16.3 million of them read one or more newspapers and magazines in their own language. This is the surest way to reach them with your advertising message.

There is a newspaper or magazine to reach every reader in his language, at the lowest cost per thousand.

*(Publication: 'INDIA 1969')

** (Remember literacy is growing in this country at the rate of 5 million persons per year—and readership is growing with it.)

Address through the Press —it costs far less

IENS

Inserted in the interest of providing information for better advertising value by

THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

everest/756/IENS

కొత్త కాంగ్రెసు నియంత్రృత్వ ధోరణుల ప్రతిఘటనకు కృషి

ప్రజాస్వామ్య, జాతీయవాదుల సన్నిహితం కావాలని జనసంఘ కార్యకర్తల విజ్ఞప్తి

కోయంబత్తూరు, ఫిబ్రవరి 22: కొత్త కాంగ్రెస్ నియంత్రృత్వధోరణులను ప్రతిఘటించేందుకు కనీస కార్యక్రమం ప్రాతిపదికగా ప్రజాస్వామిక, జాతీయ భావాలుకల పక్షాలన్నీ సన్నిహితం కావాలని భారతీయ జనసంఘం విస్తారక కార్యకర్తల, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ జగన్నాథరావుజోషీ నన్న ఇక్కడ అన్నారు.

ప్రస్తుత అవిశ్వాస రాజకీయ పరిస్థితి దుష్ఫ్రభావాన్ని, న్యాయమార్గాలు మరచి ప్రతివారిని కింపరచడానికి కొత్త కాంగ్రెసు చూపుతున్న దోరణివల్లను ఇలాంటి పరిణామం అవసరమవుతుందని కూడా శ్రీ జోషీ పత్రికా విలేకరులగోష్ఠిలో అన్నారు.

ప్రజాస్వామ్యంలోనూ, జాతీయతావాదంలోనూ విశ్వాసం కలవారు అందరూ పార్లమెంటులోనూ, దాని వెలుపలకూడా నన్నిటి తం కాగలరని తాము విశ్వసిస్తున్నామని అందుకు తాము కృషి చేయగలమని జనసంఘం నాయకుడు అన్నారు.

ఆకాలిదళ్, ద్రవిడమున్నేట్రకజగం అఖిలభారతీయ పార్టీ నంతరించుకుని, అఖిలభారత పార్టీలు కాగలవని ఆయన ఆశించారు. అఖిలభారత దృక్పథం ఒకటి వుండాలి అప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది అన్నారు ఆయన అన్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రాంతీయ పార్టీలకు అవకాశాలు ఉంటాయికాని, అఖిలభారత పార్టీలకు ఉండవని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి చేసిన ప్రకటనపై స్పందించవలసిందని కోరగా, అఖిలభారత పార్టీలు నిజంగా ప్రజా శ్రేయస్సుకోసం పని చేస్తుంటే అవి మనుగలుగుతాయని శ్రీ జోషీ సమాధానం చెప్పారు.

తమిళనాడు పరిస్థితిపై ఆకాలిదళ్, డి. ఎం. కె. ఆయన పార్టీల వ్యక్తం చేశారు. ఆయన పార్టీల మధ్య ఇలాంటి సహకారం అవసరమవుతుందని కూడా శ్రీ జోషీ పత్రికా విలేకరులగోష్ఠిలో అన్నారు.

ప్రజాస్వామ్యంలోనూ, జాతీయతావాదంలోనూ విశ్వాసం కలవారు అందరూ పార్లమెంటులోనూ, దాని వెలుపలకూడా సన్నిహిత

"లోకము మోసాలవలరా బాబు
నువు తెలుసుకు మసలాలి
ఓ రాంబాబు"
సంబరాల రాంబాబు

అట్లాస్
లవ్-ఓ
విటోల
77
మంచి పానీయము

ప్లేబాయ్ షార్ప్ ట్రాన్సిస్టరు ఉచితంగా సంపాదించండి!

రుసుము లేదు * గాలివాటు కాదు

ప్రణాళిక 25-2-'70 నుండి ప్రారంభము

దానిని సంపాదించడం ఎలా ?

ఈ ఏడాది 25—2—70 నుంచి సేల్సు ప్రమోషను స్కీము నొక దానిని ప్రారంభించుచున్నాము. ఎట్లాస్ పానీయముల అమ్మకమును పెంచటం, మీ క్షేమార్థమై నిజమైన, శ్రేష్ఠమైన అట్లాస్ పానీయములు దొరకునట్లు చేయటమే దీని ఉద్దేశము. మా యొక్క సీసాలపై కంపెనీ పేరు ముద్రించబడి వుంటుంది. ఈ సీసాలు అదే ముద్రగల ఎట్లాస్ అలూకాప్సూళ్ళతో—మా ప్రతి అట్లాస్ బన్—ఓ, విటోల, క్రిస్టాస్, 77 క్రవున్‌కార్కులు అన్నీ—సీలు చేయబడి ఉంటాయి. మా ప్రింటెడ్‌క్రౌన్ కార్కులపై, ప్రింటెడ్ అట్లాస్ అలూకాప్సూలు లేని ఎడల ముద్ర వేయబడిన సీసాలు మా వైనమా ఆ పానీయములను తిరస్కరించండి. అనధికారులైన వారు బోగస్ పానీయములను మా ప్రింటెడ్ సీసాలలో నింపుటకు అవకాశముండుటయే దీనికి కారణము.

(2) మీ పానీయమును పూర్తి చేసిన తరువాత ప్రింటెడ్ అట్లాస్ అలూకాప్సూళ్ళతోకూడిన ప్రింటెడ్ అట్లాస్ క్రవున్‌కార్కులను పోగు చేయండి. వాటిని మీ పట్టణములోకాని, జిల్లాలోకాని ఉన్న మా ఆథరైజ్డ్ బాటిలర్స్‌యొద్దకు తీసుకొనిరండి. ప్రింటెడ్ అట్లాస్ అలూకాప్సూళ్ళను గలిగిన ప్రింటెడ్‌అట్లాస్ క్రవున్‌కార్కులు 2,500లను సరి చూచిన పిమ్మట వానికి ఒక రశీదును పీకిచ్చి, మీపేరును, చిరునామాను మాకు పంపును. మేము మీ ట్రాన్సిస్టరుయొక్క లైసెన్సు తీసుకొని, లైసెన్సుతో కూడిన ట్రాన్సిస్టరును మీకు పదిహేను దినములలో పంపుదుము.

(3) మీ క్షేమమునకై 2,500 ప్రింటెడ్‌అట్లాస్ అలూకాప్సూళ్ళను,2500 అట్లాస్‌ప్రింటెడ్‌క్రవున్‌కార్కులను(పోగుచేసి ప్లేబాయ్‌షార్ప్ ట్రాన్సిస్టరునుఉచితముగా పొందండి. క్రవున్‌కార్కులూ, అలూకాప్సూళ్ళూరెండునూ ఒకేసారిపై నుండు ఆయే దీనికి కారణము.

రాయలసీమకు కేంద్రం సహాయం

ముఖ్యమంత్రి నాయకత్వాన ప్రధానివద్దకు ప్రముఖ నాయకుల రాయబారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 :

రాయలసీమలో తరచుగా సంభవించే క్షామం, లోటువర్షాల స్థితుల నుండి ఆ ప్రాంతాన్ని రక్షించటానికై కేంద్రం సహాయం చేయాలని కోరటానికై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నాయకత్వంలో రాయలసీమ నాయకుల ప్రతినిధి వర్గం నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు.

ప్రతినిధి వర్గంలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య, రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, రాయలసీమ అభివృద్ధి మండలి ఉపాధ్యక్షుడు శ్రీ బసిరెడ్డి, శ్రీఆదినారాయణరెడ్డి, శ్రీ పార్థసారథి తోపాటు మరి కొంతమంది పార్లమెంటు సభ్యులు వున్నారు.

క్షామ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ ప్రాంతంతో నిధులు ఖర్చు పెట్టడంకంటే రాయలసీమలో నీటి పారుదల సౌకర్యం కలుగజేయటం, విద్యుత్ శక్తి సౌకర్యం కలుగజేయటం ముఖ్యం అని ప్రతినిధి వర్గంవారు ప్రధానికి చెప్పారు.

రాయలసీమలో అందుబాటులో వున్న ముడి సరుకులను వినియోగించుకునే పరిశ్రమలను ఏర్పాటు చేస్తే తద్వారా అక్కడ వ్యవసాయానికి ప్రోత్సాహం లభిస్తుందని గూడ ప్రతినిధి వర్గంవారు పేర్కొన్నారు.

అంతకు ముందు రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి రాయలసీమ అవసరాలను గూర్చి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ గాడ్గిల్‌తోను, కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ భాదిల్కర్‌తోను చర్చలు జరిపారు. వీరు ఇరువురు మేనెలలో రాయలసీమను సందర్శించబోతున్నారు.

—:o:—

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి కోయిలకుంట్ల వెళ్లారు. రేపు నంద్యాల, కర్నూలు సందర్శించి, ఫిబ్రవరి 24న హైదరాబాద్ తిరిగి వస్తారు.

ఉథాంట్‌తో దినేష్ చర్చలు

ఢిల్లీ విమానాశ్రయంలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : భారత విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్, పనితీరు ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తిరువూరు నిన్న ఇక్కడ విమానాశ్రయంలో పదిహేను నిమిషాలపాటు అంతరంగిక చర్చలు జరిపారు.

ఉథాంట్ బర్మా వెళ్తూ త్రోవలో ఇక్కడ కొంచెం సేపు ఆగారు. మొన్న పొదయం 11-30 గంటలకు ఆయన విమానం ఢిల్లీ చేరుకున్నది.

వియత్నాం, ప్రక్కనుండియాలలోనివరిస్థితులపై తాము చర్చలు జరిపామని శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

—:o:—

విజయవాడలో పత్రికా సమాచార కార్యాలయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : విజయవాడలోని అధికారము పొందిన పత్రికా విలేఖరులకు రైల్వే కన్సెషన్సు ఇచ్చే సమస్యను కేంద్రప్రభుత్వ సమాచార శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఘోష్‌తో రాష్ట్ర సమాచార శాఖ డైరెక్టరు శ్రీ పి. వామనరావు మద్రాసులో చర్చించారు.

మద్రాసునుంచి శ్రీ వామనరావు తిరిగి వచ్చారు.

విజయవాడలో పత్రికా సమాచార కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించే సమస్యను కూడా డైరెక్టరు ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

ఫిల్ము అవార్డుల ఉత్సవాలు రాష్ట్ర రాజధానులలోకాక ఇతర ప్రాంతాలలో నిర్వహించాలని కూడా సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ డైరెక్టరు చర్చించినట్లు తెలుస్తున్నది.

బ్రహ్మానంద చిత్రపురి అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్, నగరానికి సుమారు పదిమైళ్ళ దూరంలోవున్న బ్రహ్మానంద చిత్రపురిని త్వరితంగా అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది. ఈ చిత్రపురిలో పెక్కు స్టూడియోలు ఏర్పాటు చేయబడగలవని భావించబడుతున్నది.

బ్రహ్మానందపురిలో స్టూడియోలు ప్రారంభించడానికి సుప్రసిద్ధ నిర్మాతలు శ్రీ ఎల్. వి. ప్రసాద్, శ్రీ ఎస్. టి. రామారావు చర్యలు ప్రారంభించారు.

చిత్రపురివద్ద ప్రభుత్వం త్వరలో ప్రత్యేకంగా ఒక విద్యుత్ ఉప కేంద్రం నెలకొల్పుతున్నది. ఈ నెలాఖరుకు నీటి సరఫరా ఏర్పాట్లు పూర్తి అవుతాయి. మిగతా పదుపాయాలు కూడా సమకూర్చబడుతున్నాయి.

—:o:—

అసెంబ్లీ ఘెరావ్

పశ్చిమబెంగాల్ లో ఫార్వర్డ్ బ్లాకు కార్మికుల చర్య

కలకత్తా, ఫిబ్రవరి 22: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ భవనాన్ని సుమారు నూర్గురు ఫార్వర్డ్ బ్లాక్ పక్షపాతులు సుమారు గంటలసేపు ఘెరావ్ చేశారు.

అసెంబ్లీ భవనంలోకి పోయే మూడు గేట్లనూ వాళ్ళు ఘెరావ్ చేశారు.

యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం యిన్నాళ్ళు నుమ్మరత పాల్పడిందని కోరుతూ వారు ఘెరావు చేశారు.

ఒక పంక్తిలోనూ బడ్జెటు సమావేశానికి యీ ఘెరావ్ మరాలుగా అంటిపెట్టుకొనే వుంటారు. శ్రీ లక్ష్మీముఖర్జీ తమ ఉపన్యాసం పూర్తి చేయగానే యీ ప్రదేశాలు ఫ్రంట్ పంక్తిలోనూ అప్పుడున్న స్థితిలోనే కొనసాగుతాయి అని పదేపదే అనాలంటూ వినాదాలు చేశారు.

శ్రీ జ్యోతిబసు యీ ప్రదర్శనలను ఉద్దేశించి మాట్లాడారు.

బెంగాల్ ఫ్రంట్ పక్షానికి నాయకులైన వారిని ప్రజలు పదలిపెట్టరు క్షమించరు అని ఆయన అన్నారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు 7: ఉ. .00 మ.1.50, సా. 7.00 ఆంగ్లంలో వార్తలు : ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6.00 రా. 9.00 10.30

మంగళవారం, ఫిబ్రవరి 24

హైదరాబాదు-ఎ

405.4 మీ

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 విజయవాడవారి 7.45 సంకీర్తనం

మ. 11.45 పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ 2.00 లలిత సంగీతం

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయవార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 పద్యపఠనం 7.30 లలిత సంగీతం 7.45 వార్తావాహిని 8.00 మీరు కోరిన పాటలు 8.30 లయ విన్యాసం 8.45 గానసుధ 9.15 భారతభారతి 9.30 విజయవాడవారి 10.35 జన గణ మన.

హైదరాబాద్-బి

కడప : 333.3 మీ

విశాఖపట్నం : 327.6 మీ

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీతం 7.00 వందే కె.ల్కా

మ. 2.00 వేణువు 2.20 వేణువు

సా. 8.25 వేణువు 9.00 చిత్రవీణ 10.00 వృందా కె.ల్కా 10.30 జన గణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూర్యనమస్కారాలు 7.15 వి.లక్ష్మి 7.45 సంగీత శిక్షణ 8.30 వేణువు

మ. 11.45 పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 సమీప పంటలు

సా. 5.30 వేణువు 5.55 స్థానిక ప్రకటనలు 6.15 పురాణ కాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కళ్యాణ 7.15 పంటసీమలు 7.45 రేడియో వార్తావాహిని 8.25 గానసుధ 9.15 భారత భారతి 9.15 ద్రవుపతి మాన సంరక్షణ 10.35 జన గణ మన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 వెంకట్రామన్ 8.30 తాళవాద్య కచేరి 8.45 గీతమంజరి 9.15 వీణ 9.45 గాత్రం 10.30 క్లారినెట్

మ. 12.00 వీణ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 5.30 సంగీత పాటం 5.45 మెల్లిపై 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.45 రూపకము 9.15 వాద్య సంగీతం 9.30 నాటకోత్సవం 11.00 జన గణమన.

తప్పు-మొప్పుల తమాషా!
తాగితే-ఒకవాడు తప్పు! మరి నేడో?
తాగకుంటే తనే తేడు మెప్పు!!
That's why తాగితే తప్పే ముంది!!!
తెలుగు తెర ఎన్.టి.ఆర్ వారి
తాతా-మనవడు
N.T.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు
నేడే చూడండి!

నేషనల్ టూరిస్ట్ & ఎన్‌టర్‌టైన్‌మెంట్ ఫేర్
పట్టలవర్ నగర్, బ్లాండ్ గ్రౌండ్స్, మద్రాసు—2.
నేడు (22-2-70) మరియు రేపు (23-2-70)
అన్నా కళై అరంగంలో సా॥ 7 గంటలకు
కుమారి బి. ఎస్. రమాదేవి - హైదరాబాద్
కూచిపూడి-ఇతర శాస్త్రీయ నృత్యాలు
ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుము :— 0—50 పైసలు.

మీ బిడ్డకు అటలలో ఆసక్తిని చేకూర్చండి.
బహోల
గ్రైండర్
బహోలా ఫార్మసుటికల్స్ కంపెనీ
కుంబకోణం, తమిళనాడు.

పెళ్లి చేసుకుందాం అంటే సరిపోతుందా?
ఆ ధైర్యం నీదగ్గర ఎక్కడ వుంది?
ఒళ్ళిపిరికి పందవ్, తండ్రి అంటే భయపడేవాడివి నీకు ఎందుకు పుట్టలేదు?
మిత్రా ప్రొడక్షన్స్
మల్లెపెళ్లి
దర్శకత్వం
C.S.రావు
నేడే చూడండి!



సూపర్ సర్ఫ్‌తో
ఒక్కసారి వుతికితే
ఇంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు
వుతికిన దానికంటె ఎక్కువ తెల్లదనం
బట్టకు కలుగుతుంది



సూపర్ సర్ఫ్ ఇతర పౌడర్ల కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలిగియున్నప్పటికీ విషంలైన లేబొరేటరీ శోధనలు మరల మరల నిరూపించాయి. రెండవ రకమును కోరకండి. భారతదేశమందలి ప్రముఖ బ్రాండ్ : సూపర్ సర్ఫ్ అడగండి. (సూపర్ సర్ఫ్ అనే గుర్తుగల ప్యాకెట్ల లోను, ప్యాక్‌లోను మాత్రమే అమ్మబడుచున్నది.)

సూపర్ సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపుచేసే పౌడరూ చేర్చక్కర్లేదు.)

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

మీ బిడ్డకు అటలలో ఆసక్తిని చేకూర్చండి.
బహోల
గ్రైండర్
బహోలా ఫార్మసుటికల్స్ కంపెనీ
కుంబకోణం, తమిళనాడు.





లిప్టన్

హిమాలయన్ గోల్డెన్ డస్ట్

ఎందుచేతనగా, లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ సామాన్యమైన టీ కాదు. ప్రపంచ ప్రజలందరినీ మురిపించే సలక్షణాలు యిందులో పుష్కలంగా వున్నాయి.
సరియైన చిక్కదనం, బ్రహ్మాండమైన రుచితో కూడిన మేలైన పానీయం. అంతేకాదు. ప్రతి పొట్లమునుంచి ఎన్నో కప్పుల టీ లభిస్తుంది. పేపించుటకు, యిచ్చుటకు కూడా చాలా సంతోషదాయకము.
అందుకే ప్రజల అభిమానము పొందినది. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ.

LIPTON లిప్టన్స్ అంటే మంచి టీ

LHGC-9 TE

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 5667& 5226